



Truth of News

RNI NO : APTEL/25/A0239

# సూర్య వాస్తవం

http://www.suryavastavam.in

చీఫ్ ఎడిటర్ : మొఘల్ ఇర్షాద్ బేగ్



IRS PUBLICATIONS

irspublications12@gmail.com



సంపుటి: 01 | చిత్తూరు | సంచిక : 228 | ఆదివారం 08 ఫిబ్రవరి 2026 | పేజీలు : 8 వెల రూ.6.50

irculated from Hyderabad, Vishakapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Anantapuram, kadapa, kurnool, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bengalore, Mumbai, New Delhi


# నమ్మకమే మనకు అతి పెద్ద కరెన్సీ

- మలేషియా పర్యటనలో మోదీకి ఘన స్వాగతం
- భారత్-మలేషియా బంధానికి 'ఇంపాక్ట్' మార్గదర్శి అని వెల్లడి
- మలేషియాలోని భారత సంతతి సేవలను కొనియాడిన ప్రధాని
- మలయా యూనివర్సిటీలో తిరువళ్లువర్ సెంటర్ ఏర్పాటుకు హామీ

న్యూఢిల్లీ - సూర్య వాస్తవం

ప్రపంచ వృద్ధికి భారత్ ఒక విశ్వసనీయ భాగస్వామిగా నిలుస్తోందని, నమ్మకమే దేశానికి 'అతిపెద్ద కరెన్సీ'గా మారిందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. రెండు రోజుల పర్యటనలో భాగంగా శనివారం మలేషియా చేరుకున్న ఆయన, కౌలాలంపూర్‌లో భారత సంతతిని ఉద్దేశించి ప్రసంగించారు. యూకే, యూఏఈ, ఆస్ట్రేలియా, అమెరికా వంటి దేశాలు భారత్‌తో వాణిజ్య ఒప్పందాలు కుదుర్చుకుంటున్నాయని, ఇది మన దేశంపై ప్రపంచానికి ఉన్న నమ్మకాన్ని సూచిస్తోందని తెలిపారు. ఈ పర్యటన సందర్భంగా ప్రధాని మోదీకి మలేషియా ప్రధాని అన్వర్



ఇబ్రహీం విమానాశ్రయంలోనే సాదర స్వాగతం పలికారు. అనంతరం ఇరువురు నేతలు ఒకే కారులో కార్యక్రమ వేదికకు చేరుకోవడం

- మిగతా 2లో..



## అది రాజకీయ దురుద్దేశ ఆరోపణ

- 1980 నాటి ఓటర్ల జాబితాలోనా పేరు చేర్చలేదు
- ఢిల్లీ సెషన్స్ కోర్టులో సోనియా గాంధీ వాదనలు

న్యూఢిల్లీ - సూర్య వాస్తవం

భారత పౌరసత్వం పొందడానికి మూడేళ్లు ముందుగానే 1980 నాటి ఓటర్ల జాబితాలో తన పేరు చేర్పించినట్లు వచ్చిన ఆరోపణ పూర్తిగా రాజకీయ దురుద్దేశంతో చేసినది అని కాంగ్రెస్ అధినేత్రి సోనియా గాంధీ అన్నారు. 1980లోనే ఓటరు జాబితాలోకి తన పేరు చేరలేదని ఆమె స్పష్టం చేశారు.

- మిగతా 2లో..

## క్వాంటమ్ విప్లవానికి మనదే నాయకత్వం..

- ఇది చారిత్రక ఘట్టం: సీఎం చంద్రబాబు
- అమరావతిలో క్వాంటమ్ వ్యాలీ భవనానికి శంకుస్థాపన
- ఇది కేవలం ఏపీకి కాదని, యావత్ భారతదేశ చరిత్రలో ఒక చారిత్రక రోజని వ్యాఖ్య
- క్వాంటమ్ విప్లవానికి భారత్ నాయకత్వం వహిస్తుందన్న ధీమా
- హైదరాబాద్‌కు హైటెక్ సిటీలా, దేశానికి క్వాంటమ్ సెంటర్ గేమ్ ఛేంజర్ అవుతుంది ప్రకటన
- ఈ నెల 16న మైక్రోసాఫ్ట్ వ్యవస్థాపకుడు బిల్ గేట్స్ అమరావతికి రానున్నట్లు వెల్లడి



అమరావతి - సూర్య వాస్తవం

"ఇది కేవలం అమరావతికో, ఆంధ్రప్రదేశ్‌కో సంబంధించిన రోజు కాదు. యావత్ భారతదేశ చరిత్రలో ఇదొక చారిత్రక దినం. గతంలో మనం వ్యవసాయ, పారిశ్రామిక విప్లవాలను అందిపుచ్చుకోలేకపోయాం. కానీ, కమ్యూనికేషన్, ఐటీ విప్లవంలో వేగంగా అడుగులు వేశాం. ఇప్పుడు ప్రపంచం ముందున్న క్వాంటమ్ విప్లవంలో మనం అనుసరించడం కాదు, ఏకంగా నాయకత్వం వహించబోతున్నాం. ఆ మహాయజ్ఞానికి అమరావతి నుంచే పునాది వేస్తున్నాం" అని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. అమరావతి భవిష్యత్తును, తద్వారా దేశ సాంకేతిక ప్రగతిని నిర్దేశించే 'క్వాంటమ్ వ్యాలీ' భవన నిర్మాణానికి శనివారం కేంద్ర శాస్త్ర, సాంకేతిక శాఖ మంత్రి జితేంద్ర సింగ్‌తో కలిసి ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో చంద్రబాబు తన దార్శనికతను, భవిష్యత్ ప్రణాళికలను ఆవిష్కరించారు.

ఆనాటి రోజులను గుర్తు చేసుకున్న చంద్రబాబు, "1995లో నేను ముఖ్యమంత్రి

- మిగతా 2లో..



## క్వాంటం వ్యాలీతో వచ్చే ఉద్యోగాలివే..

- భవిష్యత్ టెక్నాలజీపై మంత్రి లోకేశ్ కీలక ప్రకటన
- అమరావతిలో క్వాంటం వ్యాలీకి సీఎం చంద్రబాబు, కేంద్రమంత్రి జితేంద్ర సింగ్ భూమిపూజ క్వాంటం వ్యాలీతో రానున్న హై క్వాలిటీ
- ఉద్యోగాలను వివరించిన లోకేశ్
- ఐబీఎం, టీసీఎస్ సహా 14 దిగ్గజ సంస్థలతో రాష్ట్ర ప్రభుత్వ ఒప్పందాలు - భారత క్వాంటం విప్లవానికి అమరావతి నాయకత్వం వహిస్తుందన్న లోకేశ్

2లో

## ప్రధాని మోడీ వ్యాఖ్యలు సత్యదూరం

- లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా వ్యాఖ్యలు హాస్యాస్పదం
- పదవికే మచ్చ తెచ్చిన వ్యక్తిగా ఓం బిర్లా చరిత్రలో నిలిచిపోతారు
- దేశ చరిత్రలో ఇలాంటి స్పీకర్‌ను మునుపెన్నడు చూడలేదు
- స్పీకర్ హోదాలో ఉండి అధికార పార్టీ తప్పును కప్పిపుచ్చే ప్రయత్నం
- డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి

వేంపల్లి - సూర్య వాస్తవం:



కాంగ్రెస్ పార్టీ ప్రాజెక్టులు ప్రకటించడం తప్ప పూర్తి చేసిన దాఖలాలు లేవని ప్రధానమంత్రి మోడీ పార్లమెంటులో చేసిన వ్యాఖ్యలు సత్యదూరమని రాజ్యసభ మాజీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి డాక్టర్ నరెడ్డి తులసి రెడ్డి అన్నారు. శనివారం వేంపల్లి లో మీడియా సమావేశంలో తులసి రెడ్డి మాట్లాడుతూ బొంకరా బొంకరా పోలిగా అంటే టంగుటూరి మిరియాలు తాటికాయంత అన్నట్లు ఉంది ప్రధాని మోడీ వ్యాఖ్యలని తులసి రెడ్డి ఎద్దేవా చేశారు. సాగునీటి ప్రాజెక్టులను ఆధునిక దేవాలయాలుగా భారత తొలి ప్రధాని, కాంగ్రెస్ అగ్రనేత పండిట్ నెహ్రూ అన్నారు. అదే విధానాన్ని కాంగ్రెస్ పార్టీ కేంద్రంలో, రాష్ట్రాలలో కొనసాగించింది. కాంగ్రెస్ ప్రభుత్వాలు బడ్జెట్లో సింహభాగం సాగునీటి ప్రాజెక్టులకు కేటాయించేవి. దేశంలో చెప్పుకోదగ్గ భారీ సాగునీటి ప్రాజెక్టులన్నీ కాంగ్రెస్ పాలనలోనే నిర్మించబడ్డాయి. హిమాచల్ ప్రదేశ్,పంజాబ్ రాష్ట్రాలకు జీవనాడి అయిన బాక్రానంగల్ బహుళార్థ సాధక ప్రాజెక్టు సట్లెజ్ నదిపై కాంగ్రెస్ పాలనలో నిర్మించబడింది. ఒరిస్సా రాష్ట్రానికి జీవనాడి అయిన హిరాకుడ్ ప్రాజెక్టు

- మిగతా 2లో..



## చంద్రబాబు, జగన్ ఇద్దరూ రాయలసీమ ద్రోహులే

- ఐదేళ్లు నిద్రపోయి ఇప్పుడు వైసీపీ ఉద్యమాలు చేయడమేంటని షర్మిల ప్రశ్న
- సంగమేశ్వరం బదులు ముచ్చుమర్రి వద్ద ప్రాజెక్టు కట్టడంపై అభ్యంతరం
- స్వప్రయోజనాల కోసం సీమ ప్రజలను మోసం చేస్తున్నారని ఆరోపణ

సూళ్లూరుపేట - సూర్య వాస్తవం

ముఖ్యమంత్రి చంద్రబాబు, వైసీపీ అధినేత జగన్ ఇద్దరూ రాయలసీమ ద్రోహులేనని ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల తీవ్రస్థాయిలో

- మిగతా 2లో..

## మోడీని చూసి ఓటు వేయాలా?

- దేశానికి ఏమీ చేయనోడు మున్సిపాలిటీల్లో ఏం చేస్తాడు?
- బీఆర్ఎస్, బీజేపీది చీకటి ఒప్పందం కాంగ్రెస్‌పై కుట్రలు చేస్తుండ్రు
- కేసీఆర్ చరిత్ర నేను మారిస్తే మారేది కాదు
- చేవెళ్ల రోడ్డు ప్రమాదాల పాపం కేసీఆర్, సబితాఇంద్రారెడ్డిదే..
- గోదావరి జలాలతో రంగారెడ్డి బీడ్లను తడుపుతాం
- వికారాబాద్ అంతర్జాతీయ పర్యాటక కేంద్రం కాబోతుంది :
- పరిగి బహిరంగ సభలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి



రంగారెడ్డి - సూర్య వాస్తవం

'మోడీని చూసి స్థానిక ఎన్నికల్లో ఓటు వేయాలని బీజేపీ నాయకులు చెబుతుండ్రు.. 12 ఏండ్లుగా దేశానికే ఏమీ చేయనోడు.. ఇక మున్సిపాలిటీలకు వచ్చి ఏమీ చేస్తాడు.. బీఆర్ఎస్, బీజేపీది చీకటి ఒప్పందం.. ఇద్దరూ కలిసి కాంగ్రెస్‌పె కుట్రలు చేస్తుండ్రు.."

- మిగతా 2లో..

సూర్య వాస్తవం దినపత్రికలోని మరిన్ని వార్తల కోసం సంప్రదించండి

# నమ్మకమే మనకు అతి పెద్ద కరెన్సీ

(మొదటి పేజీ తరువాయి)

విశేషం. భారత్–మలేషియా సంబంధాలకు 'ఇంపాక్ట్' అనే పదం మార్గనిర్దేశం చేస్తుందని మోదీ తెలిపారు. భారత్ విజయం మలేషియాకు, ఆసియాకు కూడా విజయమని ఆయన పేర్కొన్నారు. ప్రపంచంలోనే రెండో అతిపెద్ద భారత సంతతి మలేషియాలో ఉందని, వారు ఇరు దేశాల మధ్య బలమైన వారధిగా నిలుస్తున్నారని మోదీ ప్రశంసించారు. మలేషియాలోని 500కి పైగా పాఠశాలల్లో భారతీయ భాషలను బోధిస్తున్న విషయాన్ని తాను 'మన్ కీ బాత్' కార్యక్రమంలో పంచుకున్నట్లు గుర్తుచేశారు. శతాబ్దాలుగా భారతీయ సంప్రదాయాలను కాపాడుతున్న తీరు అద్భుతమని కొనియాడారు. ముఖ్యంగా, తమిళ సమాజం శతాబ్దాలుగా ఇక్కడ సేవలు అందిస్తోందని చెబుతూ, మలయా యూనివర్సిటీలో తిరువళ్లువార్ చైర్‌ను ఏర్పాటు చేశామని గుర్తుచేశారు. ఈ వారసత్వాన్ని మరింత బలోపేతం చేసేందుకు త్వరలో తిరువళ్లువర్ సెంటర్‌ను కూడా ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. మలేషియాలోని భారతీయులంతా తమ మిత్రులతో కలిసి 'ఇన్‌క్రెడిబుల్ ఇండియా'ను సందర్శించాలని మోదీ ఆహ్వానించారు.

# క్వాంటమ్ విప్లవానికి మనదే నాయకత్వం..

(మొదటి పేజీ తరువాయి)

అయినప్పుడు బిల్ గేట్స్ ఇంటర్నెట్‌ను ఆవిష్కరించారు. అప్పుడు దాని ప్రాముఖ్యతను గుర్తించి రాష్ట్రాన్ని ఆ దిశగా నడిపించా. మాజీ ప్రధాని వాజ్‌పేయి గారు టెలికమ్యూనికేషన్ రంగంలో సంస్కరణలు తీసుకురావడం, నేను హైటెక్ సిటీని ప్రారంభించడం దేశ ఐటీ రంగంలో గేమ్ ఛేంజర్‌గా నిలిచాయి. ఆనాడు వాజ్‌పేయి గారు హైటెక్ సిటీని ప్రారంభిస్తే, నేడు క్వాంటమ్ వ్యాలీకి ఇక్కడ పునాది పడింది. ఇది దేశానికే మరో గేమ్ ఛేంజర్ అవుతుంది. ఈ చరిత్రలో మనమందరం భాగస్వాములం" అని ఉద్వేగంగా ప్రసంగించారు. తుళ్లూరు మండలం ఉద్దండరాయునిపాలెంలో ప్రభుత్వం కేటాయించిన 50 ఎకరాల విస్తీర్ణంలో ఈ క్వాంటమ్ వ్యాలీ రూపుదిద్దుకోనుంది. ఇది కేవలం ఒక భవనం కాదు, క్వాంటమ్ కంప్యూటింగ్, క్వాంటమ్ కమ్యూనికేషన్స్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, సైబర్ సెక్యూరిటీ, రక్షణ, ఆరోగ్యం, ఆర్థిక రంగాల్లో పరిశోధనలు, ఆవిష్కరణలకు కేంద్రంగా మారనుంది. వచ్చే 40 ఏళ్ల అవసరాలను దృష్టిలో పెట్టుకుని ఈ ప్రాజెక్టును చేపట్టినట్లు సీఎం స్పష్టం చేశారు.

ఈ సందర్భంగా ఐబీఎం, టీసీఎస్, ఎల్ అండ్ టీ వంటి దిగ్గజ సంస్థల ప్రతినిధులను ఉద్దేశించి మాట్లాడుతూ, "భారతదేశంలోనే తొలి 133 క్యూబిట్ క్వాంటమ్ కంప్యూటర్‌ను అమరావతికి తీసుకురావాలి. ఒకటి రెండు నెలల్లో ఒప్పందాలు పూర్తిచేసి, ఈ ఏడాది చివరికల్లా తొలి క్వాంటమ్ కంప్యూటర్‌ను ఇక్కడ ఏర్పాటు చేయాలి. ఏప్రిల్ 14 నాటికి మరో రెండు క్వాంటమ్ సెంటర్లను కూడా ప్రారంభిస్తాం" అని లక్ష్యాలను నిర్దేశించారు. 2030 నాటికి రాష్ట్రంలో 2.5 లక్షల మంది క్వాంటమ్ నిపుణులను తయారు చేయాలనే బృహత్ ప్రణాళికను ఆయన వివరించారు. అమరావతిని ప్రపంచ పటంలో నిలపాలన్న తన సంకల్పానికి బలం చేకూరుస్తూ, మైక్రోసాఫ్ట్ వ్యవస్థాపకుడు బిల్ గేట్స్ ఈ నెల 16న అమరావతికి రానున్నట్లు చంద్రబాబు ప్రకటించడం సభలో హర్షాతిరేకాలు రేపింది. దేశంలోని ఐటీ నిపుణుల్లో 35 శాతం మంది తెలుగువారేనని గుర్తు చేస్తూ, వారి ప్రతిభను రాష్ట్ర భవిష్యత్తు కోసం వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్, రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి నారా లోకేశ్, మంత్రులు నారాయణ, కందుల దుర్గేశ్, ఐఐటీ, టీసీఎస్, ఐబీఎం, ఎల్ అండ్ టీ సంస్థల ఉన్నతాధికారులు, విద్యావేత్తలు, విద్యార్థులు పాల్గొన్నారు. ఈ శంకుస్థాపన, ఆంధ్రప్రదేశ్‌ను భవిష్యత్ సాంకేతిక హబ్‌గా మార్చే ప్రయాణంలో ఒక మైలురాయిగా నిపుణులు అభివర్ణిస్తున్నారు.

# చంద్రబాబు, జగన్ ఇద్దరూ రాయలసీమ ద్రోహులే

(మొదటి పేజీ తరువాయి)

విమర్శించారు. స్వప్రయో జనాల కోసం సీమ ప్రజల ప్రయోజనాలను తాకట్టు పెట్టి ఇద్దరూ నాటకాలు ఆడారని ఆమె ఆరోపించారు. రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు విషయంలో ఇరువురు నేతల వైఖరిని ఆమె తప్పుబట్టారు. వైసీపీ ప్రభుత్వంపై షర్మిల తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. "గత ఐదేళ్ల పాలనలో రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు అంశంలో నిద్రపోయిన వైసీపీ, ఇప్పుడు ఓటమి తర్వాత ఉద్యమాలు చేయడం సిగ్గుచేటు" అని అన్నారు. అధికారంలో ఉన్నప్పుడు ఎన్జీటీ వద్ద బలమైన వాదనలు వినిపించకుండా, కేంద్రం నుంచి అనుమతులు తీసుకురాకుండా ఇప్పుడు ఆందోళనలు ఎందుకని ప్రశ్నించారు. "ఐదేళ్లు ప్రధాని మోదీకి దత్తపుత్రుడిగా ఉన్న జగన్‌కు అప్పుడు సీమకు నీళ్లివ్వాలని గుర్తుకురాలేదా?" అని నిలదీశారు. జలయజ్ఞం ప్రాజెక్టులను 6 నెలల్లో పూర్తి చేస్తామని మ్యానిఫెస్టోలో పెట్టి, సీమ ప్రాజెక్టుల వైపు కన్నెత్తి కూడా చూడలేదని ఆమె విమర్శించారు. మరోవైపు, ముఖ్యమంత్రి చంద్రబాబు సంగమేశ్వరం వద్ద కాకుండా ముచ్చుమర్రి వద్ద ప్రాజెక్టు కడతామని చెప్పడాన్ని కూడా షర్మిల తప్పుబట్టారు. "ఎవరిని మోసం చేయడానికి ఇద్దరూ కలిసి ఈ నాటకాలు ఆడుతున్నారు? మోదీ దగ్గర సాగిలపడి సీమకు అన్యాయం చేస్తారా?" అని ఆమె తీవ్రంగా ప్రశ్నించారు. ఇద్దరు నేతలు తమ వైఖరిని మార్చుకోవాలని, సీమ ప్రయోజనాలను కాపాడాలని ఆమె డిమాండ్ చేశారు.

# పంచాయతీ ఎన్నికలకు ముమ్మర కసరత్తు

**- ఓటర్ల జాబితాలు సిద్ధం చేయాలని ఎస్ఇసి ఆదేశం**

**- మార్చి 9న వార్డుల విభజన ప్రకటన**

**అమరావతి - సూర్య వాస్తవం**

గ్రామ పంచాయతీ సాధారణ ఎన్నికల నిర్వహణకు రాష్ట్ర ఎన్నికల కమిషన్ కసరత్తు ముమ్మరం చేసింది. అసెంబ్లీ ఎన్నికల కోసం రూపొందించిన ఓటర్ల జాబితా ఆధారంగా అన్ని గ్రామ పంచాయతీలు, వార్డుల వారీ ఫొటో ఓటర్ల జాబితాలను సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించింది. ఫిబ్రవరి 6వ తేదీతో ప్రభుత్వ యంత్రాంగానికి ఈ ఉత్తర్వులు జారీ అయ్యాయి. మార్చి 9న వార్డుల విభజనను ప్రకటించాల్సి ఉందని జిల్లా పంచాయతీ అధికారులను (డిపిఒ) నిర్దేశించింది. రాష్ట్రంలో గ్రామ పంచాయ తీలకు ఎన్నికలు జరిగి ఐదేళ్లు పూర్తవుతాయి. ప్రస్తుత పాలక మండళ్లకు ఈ ఏడాది ఏప్రిల్ 5తో గడువు ముగుస్తోంది. పంచాయతీ ఎన్నికలను సకాలంలో నిర్వహించాలని టిడిపి కూటమి ప్రభుత్వం భావిస్తున్నట్లు తెలుస్తోంది.

# ప్రధాని మోడీ వ్యాఖ్యలు సత్యదూరం

(మొదటి పేజీ తరువాయి)

మహానదిపై కాంగ్రెస్ పాలనలో నిర్మించబడింది. ఆంధ్రప్రదేశ్ తెలంగాణ రాష్ట్రాలకు జీవనాడి అయిన నాగార్జునసాగర్ ప్రాజెక్టు కాంగ్రెస్ పాలనలోనే కృష్ణా నదిపై నిర్మించబడింది. ప్రపంచంలోనే అతిపెద్ద ప్రాజెక్టు అయినా ఇందిరా గాంధీ కాలువ కాంగ్రెస్ పాలనలోనే రాజస్థాన్లో నిర్మించబడింది. చెంబల్ వ్యాలీ ప్రాజెక్టు,శ్రీశైలం రిజర్వాయర్,ప్రకాశం బ్యారేజీ, ధవలేశ్వరం బ్యారేజీ, పులిచింతల ప్రాజెక్టు ఇలా అనేక భారీ నీటిపారుదల ప్రాజెక్టులు కాంగ్రెస్ పాలనలో నిర్మించబడ్డాయని తులసి రెడ్డి అన్నారు. ప్రధానమంత్రి స్థాయి నాయకుడు పార్లమెంటులో అబద్దాలు చెప్పడం దురదృష్టకరం,శోచనీయమని తులసి రెడ్డి ఆవేదన వెలిబుచ్చారు.

**వారసత్వ రాజకీయాలు**

- ప్రధానమంత్రి పదవి కుటుంబ వారసత్వం అని కాంగ్రెస్ పార్టీ భావిస్తుందని ప్రధాని మోడీ వ్యాఖ్యానించడంలో వాస్తవం లేదని తులసి రెడ్డి అన్నారు.
- 1989 నుండి నేటి వరకు అంటే 37 సంవత్సరాలుగా నెహ్రూ కుటుంబీకులు ప్రధానమంత్రి పదవిలో లేరు.
- ఈ మధ్యకాలంలో కాంగ్రెస్ కు చెందిన పీవీ నరసింహారావు ఐదు సంవత్సరాలు, మన్మోహన్ సింగ్ 10 సంవత్సరాలు ప్రధాని పదవిలో ఉన్నారు.
- ప్రధానమంత్రి పదవిని త్యాగం చేసిన త్యాగశీలురు సోనియా గాంధీ, రాహుల్ గాంధీ. అటువంటి త్యాగమూర్తులపై మోడీ,తదితర బిజెపి నాయకులు పదేపదే ఆడిపోసుకోవడం అత్యంత దురదృష్టకరమని తులసి రెడ్డి అన్నారు.

**మోడీ పేదవాడా?**

తాను పేద కుటుంబం నుండి వచ్చినట్లు,రాహుల్ గాంధీ ధనిక కుటుంబం నుండి వచ్చినట్లు మోడీ పదేపదే పోల్చుకుంటూ ఉంటారు.

అది నిజం. కానీ ధనిక కుటుంబం నుండి వచ్చిన రాహుల్ గాంధీ అత్యంత నిరాడంబరుడు. పేద కుటుంబం నుండి వచ్చిన నరేంద్ర మోడీది అత్యంత ఆడంబర, విలాసవంతమైన జీవితం. లక్షల రూపాయలు విలువ చేసే సూటు,బూటు , కోటు, హ్యాటు ధరించే నిరాడంబర కోటీశ్వరుడు మోడీ అని తులసి రెడ్డి ఎద్దేవా చేశారు

**లోక్‌సభ స్పీకర్ వ్యాఖ్యలు హాస్యాస్పదం, సిగ్గుచేటు.**

కాంగ్రెస్ కు చెందిన మహిళ ఎంపీలు పీఎం పట్ల అవాంఛనీయమైన చర్యకు పాల్పడే అవకాశం ఉన్నట్లు తనకు స్పష్టమైన సమాచారం అందిందని, అందువలన ప్రధానిని పార్లమెంటుకు రావద్దని తానే చెప్పానని,అందువల్ల ప్రధానమంత్రి పార్లమెంటుకు రాలేదని లోక్ సభ స్పీకర్ ఓం బిర్లా చెప్పడం హాస్యాస్పదం,సిగ్గుచేటని తులసి రెడ్డి అన్నారు.ఇందులో ఏ మాత్రం వాస్తవం లేదు. ఒకవేళ వాస్తవం ఉంది అనుకున్నా ప్రధానమంత్రిని రక్షించుకోలేని దయనీయ స్థితిలో భారత ప్రభుత్వం,భారత పార్లమెంటు ఉన్నాయా అని తులసి రెడ్డి ప్రశ్నించారు. స్పీకర్ వ్యాఖ్యలు ప్రధానమంత్రి పదవికి,భారత పార్లమెంటుకు,భారత ప్రజాస్వామ్యానికి అవమానకరం,సిగ్గుచేటని అత్యున్నత హోదాలో ఉండి ఆ పదవి కె మచ్చ తెచ్చిన వ్యక్తిగా ఓం బిర్లా చరిత్రలో నిలిచి పోతారు. దేశ చరిత్రలో ఇలాంటి స్పీకర్ ను మునుపెన్నడు చూడలేదు భవిష్యత్తిలో చూడదలచ్చులేదని అధికార పార్టీ కి తన పదవిని పూర్తిగా అంకితం చేసిన మొట్ట మొదటి స్పీకర్ ఓం బిర్లా పార్లిమెంట్ సాక్షిగా స్పీకర్ హోదాలో ఉండి అధికార పార్టీ తప్పును కప్పిపుచ్చే ప్రయత్నం చేసిన మొట్టమొదటి స్పీకర్ ఓం బిర్లా అని తులసి రెడ్డి అన్నారు.

# క్వాంటం వ్యాలీతో వచ్చే ఉద్యోగాలివే..

**- భవిష్యత్ టెక్నాలజీపై మంత్రి లోకేశ్ కీలక ప్రకటన**
**- అమరావతిలో క్వాంటం వ్యాలీకి సీఎం చంద్రబాబు, కేంద్రమంత్రి జితేంద్ర సింగ్ భూమిపూజ క్వాంటం వ్యాలీతో రానున్న హై క్వాలిటీ**
**- ఉద్యోగాలను వివరించిన లోకేశ్**
**- ఐబీఎం, టీసీఎస్ సహా 14 దిగ్గజ సంస్థలతో రాష్ట్ర ప్రభుత్వ ఒప్పందాలు - భారత క్వాంటం విప్లవానికి అమరావతి నాయకత్వం వహిస్తుందన్న లోకేశ్**

**అమరావతి– సూర్య వాస్తవం**

అమరావతిలో ప్రతిష్ఠాత్మకంగా ఏర్పాటు కానున్న క్వాంటం వ్యాలీ ఎలాంటి ఉన్నత స్థాయి ఉద్యోగ అవకాశాలను సృష్టించబోతోందో రాష్ట్ర ఐటీ, మానవ వనరుల శాఖ మంత్రి నారా లోకేశ్ స్పష్టత ఇచ్చారు. ఈ ప్రాజెక్టు ద్వారా క్వాంటం ఇంజనీర్లు, అడ్వాన్స్‌డ్ ఏఐ నిపుణులు, కంప్యూటింగ్ స్పెషలిస్టులు, చిప్ డిజైనర్లు, క్రయోజెనిక్స్ ఎక్స్‌పర్టులు, ఆర్ఎఫ్ ఇంజనీర్లతో పాటు డీప్ టెక్ పరిశోధకులకు భారీ స్థాయిలో అవకాశాలు లభిస్తాయని ఆయన తెలిపారు. శనివారం నాడు ముఖ్యమంత్రి చంద్రబాబు, కేంద్రమంత్రి జితేంద్ర సింగ్ అమరావతిలో క్వాంటం వ్యాలీకి భూమిపూజ చేసిన సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో లోకేశ్ ఈ వివరాలు వెల్లడించారు. ఈ ప్రాజెక్టు ద్వారా యువతకు కేవలం ఉద్యోగాలు ఇవ్వడమే కాదని, అవి 'ఫ్యూచర్ ప్రూఫ్' ఉద్యోగాలని ఆయన నొక్కి చెప్పారు. అమరావతి కేవలం పరిపాలనా రాజధానిగానే పరిమితం కాదని, ఇది సైన్స్, కంప్యూటేషన్, ఇన్నోవేషన్ రాజధానిగా రూపాంతరం చెందబోతోందని లోకేశ్ ప్రకటించారు.

"మన యువత అత్యాధునిక సాంకేతికతను కేవలం ఉపయోగించే వారుగా కాకుండా, దానిని సృష్టించే నిర్మాతలుగా మారాలన్నదే మా లక్ష్యం. క్వాంటం, డీప్ టెక్, ఏఐ వంటివి అమరావతి కొత్త గుర్తింపును నిర్వచిస్తాయి. ఇది ప్రపంచ స్థాయి ప్రతిభను ఆకర్షించే నగరంగా, అత్యాధునిక టెక్నాలజీని ప్రపంచానికి ఎగుమతి చేసే కేంద్రంగా మారుతుంది" అని ఆయన పేర్కొన్నారు. ఒకప్పుడు విజనరీ లీడర్ చంద్రబాబు నాయకత్వంలో హైదరాబాద్ ఐటీ విప్లవానికి ఎలా నాయకత్వం వహించిందో, ఇప్పుడు అదే స్ఫూర్తితో అమరావతి భారతదేశ క్వాంటం విప్లవానికి నేతృత్వం వహించబోతోందని లోకేశ్ ధీమా వ్యక్తం చేశారు. ఈ చరిత్రాత్మక కార్యక్రమంలో భాగంగా ఐబీఎం, టీసీఎస్, ఎల్‌డటీ వంటి 14 ప్రఖ్యాత సంస్థలు రాష్ట్ర ప్రభుత్వంతో అవగాహన ఒప్పందాలు (వీశీఖ) కుదుర్చుకున్నాయని వెల్లడించారు. ఇండస్ట్రీ, అకాడెమియా, స్టార్టప్‌ల భాగస్వామ్యంతో తదుపరి సాంకేతిక శకానికి ఏపీ నాయకత్వం వహించడానికి సిద్ధంగా ఉందని తెలిపారు.

భారతదేశంలోనే మొట్టమొదటి నేషనల్ క్వాంటమ్ రెఫరెన్స్ ఫెసిలిటీ అమరావతిలో ఏర్పాటవుతోందని లోకేశ్ తెలిపారు. సూపర్ కండక్టింగ్, ఫోటానిక్, ఐయాన్ ట్రాప్ వంటి బహుళ ప్లాట్‌ఫారమ్‌లు ఇక్కడ అభివృద్ధి కానున్నాయని వివరించారు. రాష్ట్రంలో ఇప్పటికే 50 వేల మంది విద్యార్థులు ఈ నూతన సాంకేతికతలపై శిక్షణ పొందుతున్నారని, దీర్ఘకాలంలో 10 లక్షల మంది యువతను నైపుణ్యవంతులుగా తీర్చిదిద్దడమే లక్ష్యమని స్పష్టం చేశారు. ఈ ప్రాజెక్టులో భాగస్వాములైన ఐబీఎం, టీసీఎస్, ఎస్ఆర్ఎం యూనివర్సిటీ, క్యూపీఏఐ వంటి సంస్థలకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. దిగ్గజ సంస్థల రాక, ప్రపంచ స్థాయి పరిశ్రమలు అమరావతిపై ఉంచిన నమ్మకానికి నిదర్శనమని లోకేశ్ పేర్కొన్నారు.

# మోడీని చూసి ఓటు వేయాలా?

(మొదటి పేజీ తరువాయి)

అని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. 'పెండ్లి పెద్దను చూసి పిల్లనిస్తే.. పిల్లగాడు పనికి రాకపోతే ఏం చేయాలి' అంటూ ఎద్దేవా చేశారు. మోడీని చూసి ఓటేస్తే, గల్లీ బీజేపీ నేతలు పని చేయకపోతే, మోడీని అడగలేం కదా అని అన్నారు. వికారాబాద్ జిల్లా పరిగిలో శనివారం బహిరంగ సభలో సీఎం ప్రసంగించారు. రూ.38 వేల కోట్లతో ప్రాణహిత–చేవెళ్ల ప్రాజెక్టుకు నాటి సీఎం రాజశేఖర్‌రెడ్డి పూనుకున్నారని గుర్తు చేశారు. కేసీఆర్ సీఎం అయ్యాక రంగారెడ్డి జిల్లా ప్రాజెక్టులను నిర్వీర్యం చేశారని విమర్శించారు. తెలంగాణ ఉద్యమ నాయకుడని చెప్పుకునే కేసీఆర్, రంగారెడ్డి జిల్లాకు గోదావరి జలాలను ఎందుకు అడ్డుకున్నారని ప్రశ్నించారు. రంగారెడ్డి జిల్లా నాయకురాలు అని చెప్పుకుంటున్న సబితమ్మ కేసీఆర్‌ను ఎందుకు అడగలేదని అన్నారు. లక్ష్మీదేవిపల్లిలో రిజర్వాయర్‌కు సంబంధించి భూసేకరణ త్వరలోనే పూర్తి చేస్తామని, నిర్మాణానికి ప్రణాళికలు పూర్తి చేస్తామని తెలిపారు. గోదావరి జలాలను తీసుకొచ్చి తాండూరు, పరిగి, వికారాబాద్, చేవేళ్లను సస్యశ్యామలం చేస్తామని హామీ ఇచ్చారు. తాండూర్‌కు అండర్ గ్రౌండ్ డ్రయినేజీ, పరిగి, వికారాబాద్ మున్సిపాలిటీలను అభివృద్ధి చేస్తామని వెల్లడించారు. త్వరలో 'రీజినల్ రింగ్ రోడ్డు, రేడియల్ రోడ్లు రాబోతున్నాయి. కేసీఆర్ పదేండ్లు అధికారంలో ఉండి అప్పా జంక్షన్ నుంచి మన్నెగూడ రోడ్డు వేయలేకపోయారు. రోడ్డు ప్రమాదాల్లో ఎంతో మంది చనిపోయారు. ఈ పాపం కేసీఆర్, సబితాఇంద్రారెడ్డిలదే..' అని సీఎం ఆరోపించారు. వికారాబాద్ ప్రపంచ స్థాయిలో పర్యాటక కేంద్రంగా మారబోతుందన్నారు. 'రాబోయే ఎనిమిదేండ్లు ఇందిరమ్మ రాజ్యమే కొనసాగుతుంది.. రాసిపెట్టుకోండ్రి..' అని అన్నారు. కేసీఆర్‌కు నోటీసులు ఇస్తే పెద్ద రాద్ధాంతం చేస్తున్నారని, ట్యాంపింగ్ లాంటి చిల్లర పనులకు నోటీసులు ఇవ్వకపోతే ఏమి చేస్తారని ప్రశ్నించారు. కేసీఆర్ చరిత్ర తాను మార్చితే మారేది కాదన్నారు. 'దొంగ పాస్ పోర్టు, దొంగనోట్లు, దళితులను దగా చేసిన చరిత్ర ఆయనదని, తెలంగాణ చరిత్ర ఉన్నంత కాలం పాపాల భైరవుడి చరిత్ర చెరిగిపోదని' కేసీఆర్‌ను ఉద్దేశించి వ్యాఖ్యానించారు. రూ.లక్ష కోట్లు పెట్టి కాళేశ్వరం కట్టి ప్రజాధనం వృథా చేశారని, గోదావరి జలాల ముసుగులో వేల కోట్లు కొల్లగొట్టి ఫామ్‌హౌస్‌లు కట్టుకున్నారని ఆరోపించారు. కాంగ్రెస్‌ను ఓడించేందుకు బీజేపీ, బీఆర్ఎస్ చీకటి ఒప్పందం చేసుకున్నాయని విమర్శించారు. కేసీఆర్ దళితులను మోసం చేస్తే.. దళితుడైన గడ్డం ప్రసాద్‌ను కాంగ్రెస్ స్పీకర్‌ను చేసిందన్నారు. మూసీని ప్రక్షాళన చేస్తామంటే బీఆర్ఎస్, బీజేపీ అడ్డుకుంటున్నాయన్నారు. వరదలు వచ్చినప్పుడు మూసీ సమీపంలోని ఇండ్లకు వెళ్లాలని బీజేపీ నేతలను కోరానని, వరదలు వచ్చినప్పుడు బీజేపీ నేతలు వెళ్లి ఉంటే మూసీలో కొట్టుకుపోయి కృష్ణానదిలో తేలేవాళ్లని అన్నారు. అనంతరం మహిళలకు రూ.567,69,00,000 స్త్రీ నిధి రుణాలను సీఎం అందజేశారు. ఈ కార్యక్రమంలో స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్, రంగారెడ్డి జిల్లా ఇన్‌చార్జి మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, శాసన మండలి చీఫ్‌విప్ మహేందర్‌రెడ్డి, ఎమ్మెల్యేలు టి.రామ్మోహన్ రెడ్డి, బుయ్యని మనోహర్‌రెడ్డి, కాలే యాదయ్య, ప్రకాశ్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

**సీపీఐ(ఎం), సీఐటీయూ నాయకుల అక్రమ అరెస్ట్**

వికారాబాద్ జిల్లాలో సీఎం రేవంత్‌రెడ్డి పర్యటన నేపథ్యంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఆర్.మహిపాల్, జిల్లా కమిటీ సభ్యులు, సీఐటీయూ నాయకులు, ఆశ, అంగన్‌వాడీ నాయకులను శుక్రవారం అర్ధరాత్రి నుంచి ఇండ్ల వద్ద పోలీసులు అక్రమ అరెస్టులు చేశారు. అరెస్టు అయిన వారిలో జిల్లా కమిటీ సభ్యులు సుదర్శన్, సతీష్, కుమార్, పార్టీ అభ్యర్థి శోభారాణి తదితరులు ఉన్నారు.

# అది రాజకీయ దురుద్దేశ ఆరోపణ

(మొదటి పేజీ తరువాయి)

సోనియా గాంధీపై ఈ ఆరోపణలను ఢిల్లీలోని రౌస్ అవెన్యూ కోర్టు న్యాయవాది, సెంట్రల్ ఢిల్లీ కోర్టు బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు వికాస్ త్రిపాఠి చేశారు. 2025 సెప్టెంబరు 11న ఇవే ఆరోపణలతో ఆయన ఢిల్లీలోని మెజిస్ట్రీరియల్ కోర్టులో క్రిమినల్ పిటిషన్ కూడా దాఖలు చేశారు. అయితే ఆ కోర్టు ఆ పిటిషన్‌ను కొట్టివేసింది. దీంతో ఆయన ఇదే అంశంపై ఢిల్లీలోని సెషన్స్ కోర్టులో రివిజన్ పిటిషను దాఖలు చేశారు. దీనిపై ఢిల్లీ సెషన్స్ కోర్టు న్యాయమూర్తి జస్టిస్ విశాల్ గోగే విచారణ చేపట్టారు.

ఈ సందర్భంగా సోనియా గాంధీ న్యాయవాదులు తరణ్నుమ్ చీమా, కన్నికా సింగ్, ఆకాశ్ సింగ్ ఆమె తరపున వాదనలు వినిపించారు. సోనియా గాంధీపై వికాస్ త్రిపాఠి చేసిన ఆరోపణ పూర్తిగా రాజకీయ దురుద్దేశంతో కూడుకున్నదని కోర్టుకు విన్నవిస్తూ అఫిడవిట్‌ను సమర్పించారు. అదొక నిరాధారమైన, పనికిమాలిన, చట్టాన్ని దుర్వినియోగం చేసే అభియోగమని తెలిపారు.

వికాస్ త్రిపాఠి దాఖలు చేసిన పిటిషన్‌ను కొట్టివేయాలని కోరారు. దీనిపై తదుపరి విచారణను ఫిబ్రవరి 21వ తేదీకి కోర్టు వాయిదా వేసింది. 1968లో రాజీవ్ గాంధీతో సోనియాగాంధీకి వివాహమైంది. 1983 ఏప్రిల్ 30న ఆమెకు భారత పౌరసత్వం లభించింది.

# సంపాదకీయం

## ఎప్‌స్టీన్ ఫైల్స్.. అంతులేని కథ

ప్రపంచవ్యాప్తంగా సంచలనం సృష్టించిన జెఫ్రీ ఎప్‌స్టీన్ సెక్స్ కుంభకోణం సెగలు ఇప్పుడు ఒక్కొక్క దేశాన్ని తాకుతున్నాయి.. అమెరికాలో సంచలనం సృష్టించిన జెఫ్రీ ఎప్‌స్టీన్ కేసులోని రహస్య పత్రాలను 'ఎప్‌స్టీన్ ఫైల్స్' అంటున్నారు. ఇటీవల అమెరికా ప్రభుత్వం ఈ పత్రాలను బహిర్గతం చేయడంతో ప్రపంచవ్యాప్తంగా చర్చ జరుగుతోంది. ఎప్‌స్టీన్ అమెరికన్ బిలియనీర్. మైనర్ బాలికలను లైంగిక అక్రమ రవాణా చేసినట్లు నిర్ధారణ అయింది. 2019లో ఎప్‌స్టీన్ జైలులో ఉండగానే ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ కేసు దర్యాప్తులో భాగంగా సేకరించిన కోర్టు పత్రాలు, సాక్ష్యాలు, విమాన ప్రయాణ వివరాలు, కాంటాక్ట్ లిస్టులను ప్రభుత్వం విడతల వారీగా విడుదల చేస్తూ వస్తోంది.అమెరికా, బ్రిటన్ ఇలా ఎన్నో దేశాలను వణికిస్తోంది. ప్రపంచవ్యాప్తంగా వివిధ రంగాల్లోని కుబేరుల్ని సైతం షేక్ చేస్తున్న అంశం ఎప్‌స్టీన్ ఫైల్స్. చాలా ఏళ్లుగా ఈ విషయంలో చర్చ జరుగుతూనే ఉన్న.. ఇటీవల వరుసగా ఇందులోని విషయాలు బయటకు వచ్చాయి. అప్పటివరకు వీటి గురించి బహిరంగంగా మాట్లాడని సెలబ్రిటీలు, సెలబ్రిటీలు భార్యలు కూడా ఇప్పుడు మాట్లాడుతున్నారు. ఇప్పుడు ఈ రొచ్చు బాలీవుడ్‌కి తాకింది. హిందీ సినిమాకు చెందిన ఇద్దరి పేర్లు ఎప్‌స్టీన్ ఫైల్స్‌లో ఉన్నాయంటూ ప్రచారం జరుగుతోంది. వారే దర్శక నటుడు అనురాగ్ కశ్యప్, దీపక్ చోప్రా. దీంతో ఇప్పుడు బాలీవుడ్‌లో పెద్ద ఎత్తున చర్చ జరుగుతోంది.ఎప్‌స్టీన్‌కు సంబంధించిన ఓ ఈవెంట్ కోసం అనురాగ్ కశ్యప్ 2017లో బీజింగ్ వెళ్లారంటూ పుకార్లు వచ్చాయి. వీటిపై అనురాగ్ కశ్యప్ స్పందించి ఖండించారు. "వక్తగా నాకు నెలకు చాలా ఆహ్వానాలు వస్తుంటాయి. అరుదుగా వాటిపై స్పందిస్తుంటా. అయితే నా జీవితంలో ఇప్పటివరకూ బీజింగ్ వెళ్లలేదు" అని క్లారిటీ ఇచ్చేశారు. ఇక దీపక్ చోప్రా మాట్లాడుతూ నేనెప్పుడూ నేరపూరిత కార్యకలాపాల్లో భాగం కాలేదు. ఎప్‌స్టీన్‌తో నా పరిచయం పరిమితమైనది. వివాదాస్పద లైంగిక నేరాల ఘటనతో నాకు సంబంధం లేదు అని చెప్పేశారు.అయితే ఈ పత్రాల్లో ప్రపంచ ప్రఖ్యాత వ్యక్తుల పేర్లు ఉండటం కలకలం రేపుతోంది. అయితే, ఒక వ్యక్తి పేరు ఈ ఫైల్స్‌లో ఉన్నంత మాత్రాన అతను నేరం చేసినట్లు కాదు. కొందరు కేవలం ఆయనకు తెలిసిన వారు, లేదంటే ఆయన విమానంలో ప్రయాణించిన వారు. అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఈ ఫైల్స్‌ను పూర్తిగా విడుదల చేసేందుకు ఉద్దేశించిన బిల్లుపై ఇటీవల సంతకం చేశారు. దీనివల్ల దాదాపు 30 లక్షల పేజీల డాక్యుమెంట్లు, 2 వేల వీడియోలు బయటకు వచ్చే అవకాశం ఉంది. అప్పుడు ఇంకా చర్చ జరుగుతుం ప్రభుత్వాన్ని తాకాయి. ఇప్పటికే ఎప్‌స్టీన్‌తో సంబంధాలపై బిల్‌గేట్స్ స్పందించి.. బాధితులకు క్షమాపణలు చెప్పగా.. ఇప్పుడు బ్రిటన్ ప్రధాని కీర్ స్టార్మర్ అందరికీ సారీ చెప్పారు. ముఖ్యంగా ఎప్‌స్టీన్‌తో అత్యంత సన్నిహిత సంబంధాలు ఉన్నాయనే ఆరోపణలు ఎదుర్కొంటున్న పీటర్ మాండెల్సన్‌ను గతంలో అమెరికాకు బ్రిటన్ రాయబారిగా నియమించినందుకుగాను ఆయన పశ్చాత్తాపం వ్యక్తం చేశారు. ఎప్‌స్టీన్ బాధితులకు జరిగిన అన్యాయాన్ని దృష్టిలో ఉంచుకుని ఆయన ఈ క్షమాపణలు తెలిపారు.అమెరికాలో బ్రిటన్ రాయబారి వంటి అత్యంత కీలకమైన పదవిని పీటర్ మాండెల్సన్‌కు కట్టబెట్టడం అప్పట్లో పెద్ద చర్చకు దారితీసింది. అయితే మాండెల్సన్ తనవద్ద అబద్ధాలు చెప్పి ఆ పదవిని దక్కించుకున్నారని ప్రధాని కీర్ స్టార్మర్ ఆరోపించారు. జెఫ్రీ ఎప్‌స్టీన్ తనకు అంతగా పరిచయం లేని వ్యక్తి అని, అతనితో ఎలాంటి లోతైన సంబంధాలు లేవని మాండెల్సన్ నమ్మించారని ప్రధాని వెల్లడించారు. ఆయన మాటలను నమ్మి చేసిన నియామకం ఇప్పుడు ప్రభుత్వానికి తలవంపులు తెచ్చిందని స్టార్మర్ అంగీకరించారు.పీటర్ మాండెల్సన్ 2024 డిసెంబరులో రాయబారిగా బాధ్యతలు చేపట్టారు. అయితే 2008లోనే ఎప్‌స్టీన్ లైంగిక నేరాల కేసులో దోషిగా తేలినప్పటికీ.. మాండెల్సన్ ఆయనతో స్నేహాన్ని కొనసాగించినట్లు కొన్ని ఈమెయిల్స్, మరికొన్ని పత్రాలు బయటకు వచ్చాయి. ఇలా వీరిద్దరి మధ్య ఉన్న సంబంధంలోని చీకటి కోణాలు వెలుగులోకి రావడంతో స్టార్మర్ ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో ఒత్తిడి పెరిగింది. ఈ పరిణామాల నేపథ్యంలోనే గతేడాది సెప్టెంబరులో ప్రధాని కీర్ స్టార్మర్ పీటర్ మాండెల్సన్‌ను పదవి నుంచి తొలగించారు.అమెరికా ప్రభుత్వం ఇటీవల విడుదల చేసిన మరిన్ని పత్రాలు మాండెల్సన్ చుట్టూ ఉచ్చును మరింత బిగించాయి.

2008 ప్రపంచ ఆర్థిక సంక్షోభం సమయంలో బ్రిటన్ ప్రభుత్వానికి సంబంధించిన కొన్ని అత్యంత సున్నితమైన సమాచారాన్ని మాండెల్సన్ ఎప్‌స్టీన్‌తో పంచుకున్నట్లు ఈ పత్రాలు తెలుపుతున్నాయి. దేశ ప్రయోజనాలకు భంగం కలిగించేలా ఒక లైంగిక నేరగాడితో సమాచారాన్ని పంచుకోవడం బ్రిటన్ రాజకీయాల్లో తీవ్ర ప్రకంపనలు సృష్టిస్తోంది. కేవలం స్నేహం మాత్రమే కాకుండా.. వీరి మధ్య ఆర్థిక లావాదేవీలు కూడా జరిగినట్లు ఆధారాలు లభ్యం అయ్యాయి.2003-2004 మధ్యకాలంలో పీటర్ మాండెల్సన్, ఆయన భాగస్వామి రీనాల్డో అవిలా ద సిల్వాకు సంబంధించిన బ్యాంకు ఖాతాలకు ఎప్‌స్టీన్ సుమారు 75 వేల డాలర్ల (భారత కరెన్సీలో సుమారు రూ. 63 లక్షలకు పైగా) మేర చెల్లింపులు చేశాడని వెల్లడి అయింది. ఇంతటి నేర చరిత్ర ఉన్న వ్యక్తితో ఆర్థిక సంబంధాలు కలిగి ఉండి కూడా, రాయబారిగా కొనసాగడం బాధితులను మరింత ఆవేదనకు గురిచేసిందని ప్రధాని పేర్కొన్నారు.ఎప్‌స్టీన్ ఫైళ్లలో విడుదలైన నగ్న ఫోటోలు, వీడియోలు బ్లర్ చేయకుండా చాలా రోజులుగా ఆన్‌లైన్‌లో ఉన్నాయి. ఈ తప్పు గురించి అమెరికా అధికారులను ముందే హెచ్చరించినా, ఆ కంటెంట్ కొన్ని రోజుల పాటు ఆన్‌లైన్‌లోనే ఉండిపోయింది. దీంతో బాధితులకు భర్తీ చేయలేని నష్టం కలిగింది' అని న్యాయవాదులు అంటున్నారు.ఎప్‌స్టీన్ బాధితులైన అనేక మందిని గుర్తించగలిగే సమాచారం కలిగిన వేలాది పత్రాలలో భాగమని న్యాయవాదులు చెబుతున్న ఫైల్స్‌ను వెరిఫై పరిశీలించింది.

ఎప్‌స్టీన్ ఫైళ్లలో భాగంగా దాదాపు 40 వేర్వేరు చిత్రాలు ప్రచురించారని న్యూయార్క్ టైమ్స్ శుక్రవారం రిపోర్ట్ చేసినటప్పుడు బాధితుల సంఘాలు మొదట ఈ విషయం గురించి మాట్లాడాయి.బాధితులు పేర్లు, చిత్రాలను సరిగ్గా సవరించే వరకు వెబ్‌సైట్‌ను మూసివేయాలని కోరిన తర్వాత, సమస్యను త్వరగా పరిష్కరించేందుకు న్యాయశాఖ అంగీకరించిందని మంగళవారం న్యూయార్క్ జడ్జ్ ఒకరు తెలిపారు."సాంకేతిక లేదా మానవ తప్పిదం" కారణంగా ఫైల్స్ అప్‌లోడ్ అయ్యాయని పేర్కొంటూ, న్యాయశాఖ తన వెబ్‌సైట్ నుంచి వేలాది పత్రాలను తొలగించింది . కొత్త అభ్యర్థనలను పరిశీలిస్తూనే ఉందని, అలాగే తదుపరి సవరణ అవసరమయ్యే ఇతర పత్రాలు ఏవైనా ఉన్నాయా అని తనిఖీ చేస్తున్నట్టు ఆ విభాగం తెలిపింది.అంతకుముందు రోజే రిడక్షన్ లోపాలను సరిచేస్తున్నట్లు అమెరికా ప్రభుత్వం పేర్కొన్నప్పటికీ, బుధవారం కూడా చాలా చిత్రాలు ఆన్‌లైన్‌లో ఉన్నాయని వెరిఫై గుర్తించింది. ఈ విషయంపై స్పందన కోసం న్యాయశాఖను సంప్రదించింది బీబీసీ వెరిఫై. రిడక్షన్ చేయని ఫైళ్ల పేర్లను కూడా ఇచ్చింది."జరిగిన నష్టం పూడ్చలేనిది" అని బాధితుల తరపు న్యాయవాది బ్రాడ్ ఎడ్వర్డ్స్ ఒక ప్రకటనలో తెలిపారు.వెరిఫై గుర్తించిన నాలుగు చిత్రాలలో పాక్షికంగా దుస్తులు ధరించిన యువతుల ముఖాలు, శరీరాలు బ్లర్ చేయకుండా కనిపించాయి.ప్రముఖులతో ఎప్‌స్టీన్ సంభాషణలకు సంబంధించిన ఆధారాల కోసం విడుదల చేసిన లక్షల కొద్దీ ఫైళ్లను సాధారణంగా శోధించినప్పుడు అవి కనిపించాయి.కొన్ని పత్రాలలో కొంతమంది ఫోటోలను తొలగించినట్లు కనిపిస్తోంది. కానీ మరోచోట తొలగించలేదు. ఒక పత్రంలో ఒకే చిత్రానికి రెండు వెర్షన్లు ఉన్నాయి. ఒక ఫోటోలో ముఖాన్ని నల్లరంగు చతురస్రంతో కప్పేశారు. మరొక చిత్రంలో ముఖం కనిపిస్తుంది.మరో వీడియోలో ఒకరు షర్ట్‌ను పైకెత్తి కెమెరా వైపు తన రొమ్ములను చూపిస్తున్నట్లు గుర్తించారు.

# అక్రమార్కుల వక్ర మార్గం



- అనంత మెడికల్ కాలేజీలో నకిలీ ఉద్యోగాల మాఫియా....!
- ఆప్కాస్ విలీనంలో భారీ అక్రమాలు..?
- లక్షల లంచాల ఆరోపణలు..!
- మంత్రి సత్య కుమార్‌కు ఏఐఎస్‌బీ నాయకుల ఫిర్యాదు

అనంతపురం టౌన్- సూర్య వాస్తవం:

రాష్ట్రవ్యాప్తంగా సంచలనంగా మారిన అనంతపురం ప్రభుత్వ మెడికల్ కాలేజీలో నకిలీ ఉద్యోగుల బాగోతం బట్టబయలైంది. నియామక నిబంధనలు, లోకల్ జోన్ నియమాలు, ఆప్కాస్ ( ఏ.పీ.సి.ఓ. ఎస్ ) విలీన మార్గదర్శకాలు, హైకోర్టు మరియు డి ఎం ఈ ఆదేశాలను తూట్లు పొడిచి అక్రమ నియామకాలు కొనసాగుతున్నాయని అఖిల భారత విద్యార్థి బ్లాక్ ( ఏఐఎస్బి ) ఆరోపించింది. 2010లో విద్యార్హత సాధించిన వ్యక్తికి 2007లోనే ఉద్యోగం కల్పించడం, లోకల్ కాండిడేట్స్‌ను పక్కనబెట్టి తెలంగాణ రాష్ట్ర వాసి అయిన వ్యక్తికి ఉద్యోగం ఇవ్వడం ద్వారా నిబంధనల ఉల్లంఘన స్పష్టంగా కనిపిస్తున్నట్లు నిరుద్యోగులు ఆరోపిస్తున్నారు. లోకల్ కాండిడేట్ విధానం, లోకల్ జోన్ నిబంధనలను పూర్తిగా పక్కనబెట్టి అక్రమ నియామకాలు జరగడం వల్ల అనంత నిరుద్యోగుల్లో తీవ్ర ఆగ్రహం వ్యక్తమవుతోంది.

**ఆప్కాస్ ( ఏపీసిఓఎస్) విలీనంలో అక్రమాలు..?**

2019లో జరిగిన ఆప్కాస్ ( ఏ.పీ.సి.ఓ.ఎస్ )విలీన ప్రక్రియలో ఈ అక్రమ నియామకాలు గుర్తించబడినప్పటికీ, చర్యలు తీసుకోకుండా లక్షల రూపాయల నగదు వసూలు చేసి కొనసాగింపునిచ్చారన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. అప్పట్లో ఏవో గా విధులు నిర్వహించిన సాయి గ్రేస్ ప్రస్తుత ఏడిగా ఉన్న అధికారిణి కీలక పాత్ర పోషించారన్న అనుమానాలు వ్యక్తమవు తున్నాయి. విషయం బయటకు రాకుండా నోట్ ఫైల్స్ మాయం చేయడం, రోస్టర్ పాయింట్లు గల్లంతు కావడం, నకిలీ ఉద్యోగులకు ఆర్డర్ కాపీలు కూడా లేకపోవడం వంటి అంశాలు ఈ బాగోతం తీవ్రతను స్పష్టంగా చూపిస్తున్నాయి.జిల్లా కలెక్టర్ ను సైతం బురిడి కొట్టించిన ఎ.ఓ ఇప్పటి ఎ.డి. అనే పుకార్లు షికార్లు చేస్తున్నాయి. గతంలో వీరిపై కథనాలు రాసిన ఓ దినపత్రిక వైద్య విలేకరి పై దాడికి యత్నించిన కేసు కూడా అనంతపురం రెండవ పట్టణ పోలీస్ స్టేషన్లో నమోదయింది

**అధికారుల నిర్లక్ష్యం**

హైకోర్టు ఆదేశాలు, డి ఎం ఈ మార్గదర్శకాలను ఉల్లంఘించి ఇతర జిల్లాల్లో తొలగింపులు జరిగితే, అనంతపురంలో మాత్రం కొనసాగింపునిచ్చారని ఏఐఎస్బి నాయకులు ఆరోపిస్తున్నారు. శనివారం నాడు మంత్రి సత్య కుమార్‌కు ఏఐఎస్‌బీ ఈ అక్రమార్కులపై ఫిర్యాదు కూడా చేశారు.



# కాపు కాస్తామంటున్న వైసీపీ

## సామాజిక లెక్కల్లో జగన్ టీమ్

గుంటూరు - సూర్య వాస్తవం:



వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి 2029 ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని కొత్త రాజకీయ దారులను వెతుకుతున్నారని రాజకీయ వర్గాల్లో చర్చ జరుగుతోంది. ఆయన ఆలోచనలు సాధారణ విశ్లేషణలకు భిన్నంగా ఉంటాయని, ఓటమి తర్వాత మరింత జాగ్రత్తగా వ్యూహాలు సిద్ధం చేసుకుంటున్నారని అనుచరులు అంటున్నారు. రాజకీయాల్లో ఓడిన చోటే తిరిగి బలం పెంచుకోవడం ఒక సంప్రదాయం. జగన్ కూడా అదే మార్గాన్ని ఎంచుకుని, పాత పద్ధతులకు బదులుగా కొత్త వ్యూహాలపై నమ్మకం పెట్టుకున్నట్లు కనిపిస్తోంది. వైసీపీ ఓటమికి కారణమైన రాజకీయ, సామాజిక పరిణామాలను ఆయన లోతుగా అధ్యయనం చేస్తున్నారని ఇటీవల ఆయన ప్రసంగాలు సూచిస్తున్నాయి.ఈ వ్యూహాల్లో మాజీ మంత్రి అంబటి రాంబాబు) పాత్ర కీలకంగా మారుతోంది. సుదీర్ఘ రాజకీయ అనుభవం ఉన్నప్పటికీ ఆయనకు మంత్రి పదవి దక్కేందుకు మూడున్నర దశాబ్దాలు పట్టింది. వైఎస్సార్ అనుచరుడిగా కాంగ్రెస్‌లో పనిచేసినా, ఉమ్మడి ఏపీలో ఎమ్మెల్యేగా గెలవలేకపోవడం ఆయన రాజకీయ ప్రయాణాన్ని నెమ్మదింపజేసింది. అయితే వైసీపీ ఏర్పడ్డాక జగన్ ఆయనకు ప్రాధాన్యత ఇచ్చారు. 2022లో మంత్రి పదవి ఇవ్వడమే కాకుండా, తాజాగా కాపులలో "టైగర్" అంటూ బిరుదు ఇచ్చి ముందుకు తెచ్చారు.జగన్ రాజకీయ లెక్కల్లో కాపు సామాజిక వర్గం ముఖ్యంగా కనిపిస్తోంది. 2019 ఎన్నికల్లో వైసీపీ గెలుపులో వారి మద్దతు కీలకంగా నిలిచింది. అప్పట్లో ముద్రగడ పద్మనాభం (ఉద్యమం కూడా కలిసివచ్చి, గోదావరి జిల్లాలు ( వైసీపీకి బలంగా మారాయి. కానీ 2024 నాటికి పరిస్థితి పూర్తిగా మారింది. పవన్ కళ్యాణ్ రూపంలో కాపులకు బలమైన నాయకుడు రావడం, ఆయన చంద్రబాబు నాయుడు తో జట్టు కట్టడం వల్ల రాజకీయ సమీకరణలు తారుమారు అయ్యాయి. ఈ మార్పుతో వైసీపీకి ఎదురుదెబ్బ తగిలింది.ఈ నేపథ్యంలో అంబటి రాంబాబు ఘటనను జగన్ వ్యూహాత్మకంగా ఉపయోగించుకుంటున్నారన్న అభిప్రాయం వినిపిస్తోంది. అంబటి కుమార్తె మౌనిక మీడియాతో మాట్లాడుతూ తమపై అధికార దుర్వినియోగం జరుగుతోందని ప్రశ్నించడం కాపు వర్గాల్లో చర్చకు దారి తీసింది. జనసేన మద్దతుతో అధికారంలోకి వచ్చిన టీడీపీ ) తమపైనే బలప్రయోగం చేస్తుందా అనే సందేహాన్ని ఆమె వ్యక్తం చేశారు. ఇది నేరుగా రాజకీయ నేతలకు కాకపోయినా, కాపు సమాజంలో భావోద్వేగాలను రేకెత్తించడానికే అన్న విశ్లేషణ ఉంది.గుంటూరు జిల్లా లో జగన్ పర్యటన సమయంలో కాపు జనాభా ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో స్పందన కనిపించిందని అంటున్నారు. అంబటి రాంబాబు భవిష్యత్తులో తన సామాజిక వర్గాన్ని ఎంతవరకు పోలరైజ్ చేయగలుగుతారన్నది కీలక ప్రశ్నగా మారింది. వంగవీటి రంగా అనుచరుడిగా గతంలో కాపునాడు కార్యక్రమాల్లో పనిచేసిన నేపథ్యం ఆయనకు ఉంది. ఇప్పుడు వైసీపీ ఆయనను ముందుకు తెస్తూ కొత్త గుర్తింపునివ్వాలని చూస్తోంది. అంబటి విడుదల తర్వాత ఆయనకు మరింత ప్రాధాన్యత ఇవ్వాలన్న ఆలోచన కూడా పార్టీ వర్గాల్లో ఉంది. కూటమి వర్సెస్ అంబటి అంశం రాబోయే రోజుల్లో మరింత వేడెక్కే అవకాశముంది. ఈ మొత్తం వ్యవహారంలో జగన్ వేసిన అడుగు వ్యూహాత్మకమా కాదా అన్నది రాజకీయ ఫలితాలే తేల్చాలి.

**అంబాసిడర్ స్థాయికి అంబటి**

వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో ప్రమోషన్ పొందాలన్నా.. పదవులు దక్కించుకోవాలని అనుకున్నా ప్రత్యర్థి పార్టీల నాయకుల మీద బూతులతో విరుచుకుపడాలి. ఆయా పార్టీల నేతల ఇళ్లపై కర్రలతో దాడులకు దిగాలి. లేకుంటే నిత్యం జగన్మోహన్ రెడ్డికి వీర విధేయుడుగా ఉంటూ ఆయన నామస్మరణ చేయాలి. ఆయన అడుగులకు మడుగులు వత్తాలి. అప్పుడే వారికి పదవులు లభిస్తాయి. పిలిచి మరి పదవులు కట్టబెడతారు. వైయస్సార్ కాంగ్రెస్ ఐదేళ్ల హయాంలో జరిగింది కూడా అదే.ఏదైనా మంత్రి పదవి నిర్వర్తిస్తే వారి శాఖలో ప్రగతి చూస్తారు. కానీ వైసీపీ హయాంలో శాఖల ప్రగతి కంటే ప్రత్యర్థులపై బూతులతో విరుచుకుపడే మంత్రులే అధికం. కొడాలి నాని కి తొలి మూడేళ్లు పదవి ఇచ్చారు జగన్. చంద్రబాబుతో పాటు లోకేష్ పై విరుచుకు పడనిదే పొద్దు గడవదు అన్నట్టు ఉండేది కొడాలి నాని పరిస్థితి. ఆ స్థాయిలో జగన్మోహన్ రెడ్డిని మెప్పించారు కనుక కొడాలి నానికి మంత్రి పదవి దక్కింది. ఏకంగా పౌరసరఫరాల శాఖ మంత్రిగా అవకాశం కల్పించారు. అంతెందుకు జోగి రమేష్ విషయంలో కూడా అదే జరిగింది. ఆయన చంద్రబాబు ఇంటి మీదకు కర్రలతో దాడికి తెగబడినందుకే జోగి రమేష్ కు ఏకంగా గృహ నిర్మాణ శాఖ మంత్రిగా క్యాబినెట్‌లో చోటు కల్పించారు జగన్మోహన్ రెడ్డి.సొంత సామాజిక వర్గాన్ని జగన్ కోసం కించపరిచారు పేర్ని నాని ఇక అంబటి రాంబాబు గురించి చెప్పనవసరం లేదు. అప్పటికీ ఇప్పటికీ ఆయన నోరు అదుపులోకి రావడం లేదు. పోసాని కృష్ణ మురళి అయితే పవన్ కళ్యాణ్ తో పాటు ఆయన కుటుంబాన్ని నీచాతి నీచంగా దూషించారు. ఏకంగా ఫిలిం డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పదవి దక్కించుకున్నారు. ఇక రోజా గురించి చెప్పనవసరం లేదు. రోజా గురించి చెప్పనవసరం లేదు. బూతు సైగలతో,, చిల్లర మాటలతో ప్రత్యర్థులను రెచ్చగొట్టేవారు. రెచ్చిపోయేవారు. అందుకు ఆమె పర్యాటక శాఖ మంత్రి పదవి పొందారు. ఇలా జగన్ కోసం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో రాజకీయ హద్దులు చెరిపేసి దిగజారి ప్రవర్తించిన ప్రతి ఒక్కరికి పదవులు దక్కాయి. ఇప్పుడు అంబటి రాంబాబుకు ఏ స్థాయిలో ప్రమోషన్ దక్కుతుందో చూడాలి.

# తూర్పు వీరాంజనేయ స్వామికి మాఘ మాస పూజలు



**పులివెందుల – సూర్య వాస్తవం :** పులివెందులలో స్వయంభుగా వెలసిన అతిపు రాతనమైన శ్రీ తూర్పు వీరాంజనేయ స్వామి వారి దేవస్థానంలో స్వామి వారికి అత్యంత ప్రీతికరమైన పవిత్ర మాఘ మాసం మూడవ శనివారము సందర్భంగా స్వామివారికి ప్రాతః కాలమున విశేష పంచృతాభిషేకం, పూల అలంకరణ, సింధు రార్చన, ఆకుపూజలు తదితర విశేష పూజలు నిర్వహించడమైంది. భక్తులు అందరూ స్వామి వారిని దర్శించి తీర్థ, ప్రసాదాలు స్వీకరించి స్వామి వారి అనుగ్రహం పొందారు. ఈ సందర్భంగా ఆలయ నిర్వహకులు, అర్చకులు మాట్లాడుతూఎవరైనా ఆకు పూజలు, సింధురార్చనలు చేయించుకోదలచిన వారు దేవస్థానంలో సంప్రదించగలరని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వహకులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# శివాలయంలో శివమాల స్వాముల ప్రత్యేక పూజలు





**సింహాద్రిపురం – సూర్య వాస్తవం :** సింహాద్రిపురం మండలం గురజాల గురు గుట్ట శివాలయంలో శివమాలధరించిన భక్తులు శనివారం ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. ముందుగా శివునికి జాలాభిఅభిషేకం పంచామృత అభిషేకం రుద్రాభిషకం తదితర పూజలు నిర్వహించారు. గురుస్వామి రామేశ్వర రెడ్డి స్వామి ఆధ్వర్యంలో కార్యక్రమాలు నిర్వహించారు. గురజాల వెంకటాంపల్లి బిదినం చర్ల దంతలపల్లి తదితర గ్రామాల భక్తులు 80 మంది దాకా శివమాల ధరించి ఇక్కడి ఆలయమంలో రోజు జరిగే ప్రత్యేక పూజల్లో పాల్గొంటున్నారు. ఇరువురు శివస్వాములు శ్రీశైలానికి పాదయాత్రగా బయలుదేరివెళ్ళారు. మరో 36 మంది శివస్వాములు ఇరుముడి ధరించి శ్రీశైలానికి బయలుదేరుతున్నారు. దీంతో ఆలయ ప్రాంగణం కుటుంబ సభ్యులు బంధువులు స్నేహితులు రాకతో కళకళలాడుతోంది. ఈ కార్యక్రమంలో శివ భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# తిరుమల లడ్డు సమస్య తప్ప.. ఏ సమస్యలు లేనట్లుంది..

**- 19 నెలలు గడుస్తున్న ఇచ్చిన హామీలు నెరవేర్చలేని కూటమి ప్రభుత్వం**
**- వైసీపీ నాయకులు మండిపాటు**



**పులివెందుల – సూర్య వాస్తవం :** రాష్ట్రంలో తిరుమల లడ్డు ప్రసాదం సమస్య తప్ప ఇక ఏ సమస్యలు లేనట్లు ఈ కూటమి ప్రభుత్వం వ్యవహరిస్తోంది. లడ్డు కల్తీ జరగలేదన్న విషయమై దర్యాప్తు సంస్థలు నివేదికను కూడా సమర్పించడం రాష్ట్ర ప్రజలందరూ చూడడం జరిగిందని వైసీపీ నాయకులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా పులివెందుల జగన్ క్యాంపు కార్యాలయంలో శనివారం విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ప్రజలకు సంక్షేమ పథకాలు ఇవ్వకుండా ప్రతినెలా ఏదో ఒక కొత్త అంశంతో ముందుకు సాగుతోంది ఈ కూటమి.. రాష్ట్ర ప్రభుత్వానికి కేంద్ర ప్రభుత్వం బడ్జెట్ మొండి చేయి చూపించింది దాని గురించి కూటమి మాట్లాడదు, రాష్ట్ర ప్రభుత్వ వాటా ఎంత అనే విషయం కూడ కూటమి మాట్లాడద్దు,19 నెలలవుతా ఉంది నిరుద్యోగ భృతి ఇస్తామని ఇవ్వలేదు, ఆడబిడ్డ నిధి ప్రతినెలా 1500 అన్నారు, బీసీలకు సబ్ ప్లాన్ అన్నారు. దాని ఊసే లేదు, బీసీలకు 50 సంవత్సరాలకే పెన్షన్ ఇస్తామన్నారు. అది ఇవ్వలేదు, కూటమి ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి కొత్త పెన్షన్లు అటకెక్కాయి.. ప్రతినెల ఏదో ఒక సమస్యను సృష్టించి ప్రజలను తప్పు దోవ పట్టించడమే కూటమి ఒక బ్రహ్మాస్త్రంగా పెట్టుకుంది. కూటమి అధికారంలోకి రావడానికి మేనిఫెస్టోలో పొందుపరిచిన హామీలను త్వరగా పూర్తి చేయాలని, రాష్ట్ర ప్రజల సమస్యలను తీర్చాలని ప్రజల తరపున మా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేస్తున్నామని వైసీపీ బీసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కోట్లూరు సుదర్శన్, మున్సిపల్ కోఫ్షన్ మెంబెర్ దాసరి చంద్రమౌళి, వైసీపీ జిల్లా యువజన విభాగ కార్యవర్గ సభ్యుడు లక్ష్మి రెడ్డి, వైసీపీ జిల్లా ప్రచార కార్యదర్శి దేవర శ్రీనివాసుల రెడ్డిలు హితువు పలికారు.

# ఘనంగా పోలీసుల స్పోర్ట్స్ అండ్ గేమ్స్ మీట్

**- రెండో రోజు క్రీడలు ఉత్సాహంగా కొనసాగింపు**





**అనంతపురం క్రైమ్ – సూర్య వాస్తవం:** జిల్లా పోలీస్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ మీట్‌లో భాగంగా రెండో రోజు వివిధ క్రీడలు, ఆటలు ఉత్సాహభరితంగా కొనసాగాయి. జిల్లా ఎస్పీ జగదీష్ ఆదేశాల మేరకు స్థానిక పోలీస్ పరేడ్ మైదానంలో ఈ క్రీడా పోటీలు నిర్వహించారు. రెండో రోజు నిర్వహించిన ప్రధాన క్రీడలు
1. 5 కిలోమీటర్ల ఓపెన్ రన్, 2. 4ఐ400 మీటర్ల రిలే (పురుషులు, మహిళలు), 3. 200 మీటర్ల పరుగులు (పురుషులు, మహిళలు), 4. డిస్కస్ త్రో (పురుషులు, మహిళలు), 5. జావెలిన్ త్రో (మహిళలు), 6. హైజంప్ (పురుషులు, మహిళలు), వాలీబాల్, బాస్కెట్‌బాల్, కబడ్డీ, యోగా క్రికెట్ పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో పాల్గొన్న పోలీస్ అధికారులు, సిబ్బంది క్రీడాస్ఫూర్తితో పోటీపడి తమ ప్రతిభను చాటుకున్నారు. ఈ క్రీడా కార్య్ర కమాలు పోలీస్ సిబ్బందిలో శారీరక దృఢత్వం, మానసిక ఉత్సాహం, క్రమశిక్షణ మరియు పరస్పర స్నేహాన్ని పెంపొందించడంలో కీలకంగా నిలుస్తున్నాయని జిల్లా ఎస్పీ గారు పేర్కొన్నారు. ఏ.ఆర్ అదనపు ఎస్పీ ఇలియాస్ బాషా, ఏ.ఆర్ డీఎస్పీ నీలకంఠేశ్వరరెడ్డి, పలువురూ సి.ఐ లు, ఆర్ ఐ లు, ఎస్సై లు, ఆర్ ఎస్ ఐ లు పాల్గొన్నారు.



# క్రమశిక్షణ కలిగిన విద్యార్థులే రేపటి దేశ పౌరులు

**- విద్యార్థులే దేశానికి వెన్నెముక**
**- కష్టపడి చదివి ఉన్నత శిఖరాలు చేరుకోవాలి**
**- జడ్పీటీసీ మారెడ్డి లతా రెడ్డి**



**సింహాద్రిపురం– సూర్యవాస్తవం :** సింహాద్రిపురం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వార్షికోత్సవ వేడుకలు పాఠశాల ప్రాంగణంలో అత్యంత వైభవంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమానికి పులివెందుల జడ్పీ టీసీ మారెడ్డి లతా రెడ్డి, సింహాద్రిపురం మాజీ జడ్పీటీసీ పోరెడ్డి ప్రభాకర్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై, జ్యోతి ప్రజ్వలన చేసి వేడుకలను ప్రారం భించారు. ఈ సంద ర్భంగా పులివెందుల జడ్పీటీసీ మారెడ్డి లతా రెడ్డి మాట్లా డుతూ విద్యార్థులు లక్ష్యశుద్ధితో చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. నేటి పోటీ ప్రపంచంలో విద్యార్థులు చదువుతో పాటు అన్ని రంగా ల్లోనూ నైపుణ్యం సాధించాలని సూచించారు. ప్రభుత్వం విద్యారంగానికి పెద్దపీట వేస్తోందని, విద్యార్థులు ఈ అవ కాశాలను ఉపయోగించుకుని తమ తల్లిదండ్రు లకు, పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. అనం తరం మాజీ జడ్పీటీసీ పోరెడ్డి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ క్రమ శిక్షణ కలిగిన విద్యార్థులే రేపటి దేశ పౌరులని పేర్కొన్నారు. ఉపాధ్యాయులు అందిస్తున్న నాణ్య మైన విద్యను సద్వినియోగం చేసుకోవాలని, గ్రామీణ ప్రాంత విద్యార్థులు సైతం ప్రపంచ స్థాయి ప్రతిభను కనబరచాలని ఉత్సాహపరిచారు. పాఠశాల అభివృద్ధికి తమ వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని హామీ ఇచ్చారు. వార్షికోత్సవం సందర్భంగా విద్యార్థులు ప్రద ర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు, జానపద నృత్యాలు సభికులను విశేషంగా ఆకట్టు కున్నాయి. అనంతరం గత విద్యా సంవత్సరంలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు, క్రీడల్లో విజేతలకు అతిథుల చేతుల మీదుగా బహు మతులు అందజేశారు. ఈ కార్య క్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం, స్థానిక నాయకులు, విద్యార్థుల తల్లిదండ్రులు, పెద్ద సంఖ్యలో గ్రామస్తులు పాల్గొన్నారు.ం



# అంజన్న ఆలయంలో విశేష పూజలు

**- ప్రత్యేక అలంకారంలో వీరాంజనేయ స్వామి**



**సింహాద్రిపురం – సూర్య వాస్తవం :** సింహాద్రిపురం గ్రామంలో అతి పురాతనమైన ఆంజనేయ స్వామి ఆలయంలో శనివారం మాఘ మాసాన్ని పురస్కరించుకుని ఆలయ ప్రధాన అర్చకులు శ్రీనివాస్ ఆచార్య ఆధ్వర్యంలో ఘనంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా మాఘమాసం సందర్భంగా వేకువజామునే స్వామివారికి పంచామృత అభిషేకం సహస్రనామార్చన అష్టోత్తర శతనామావళి ఆకు పూజ తదితర పూజ కైకర్యాల అనంతరం స్వామివారు ప్రత్యేక అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రధాన అర్చకులు నిర్వాహకులు మాట్లాడుతూ ప్రతి శనివారం మంగళవారం భక్తులు మహిళలు పెద్ద సంఖ్యలో ఆలయానికి చేరుకొని విశేష పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించి పూజలు నిర్వహించడం జరుగుతుందని, అంతేకాకుండా మంగళవారం శనివారాలలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. మాఘమాసాన్ని పురస్కరించపురస్క వేకువజామున నుండి విశేష పూజలు నిర్వహించడం జరుగుతుందన్నారు. అనంతరం ఆలయ నిర్వాహకులు ఏర్పాటు చేసిన తీర్థ ప్రసాదాలను భక్తులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో భక్తులు ఆలయ నిర్వహకులు తదితరులు పాల్గొన్నారు.



# శ్రీ రంగనాథ స్వామి రథోత్సవ వేడుకలలో భూమిరెడ్డి ఉమాదేవి



**పులివెందుల– సూర్య వాస్తవం :** పులివెందుల పట్టణంలోని ప్రఖ్యాత శ్రీ రంగనాథ స్వామి రథోత్సవ పూజా కార్యక్రమంలో శాసన మండలి సభ్యులు భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి సతీమణి భూమిరెడ్డి ఉమాదేవి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయ అధికారులు, వేద పండితులు ఆమెకు సంప్రదాయ బద్ధంగా ఘన స్వాగతం పలికారు. అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించి, రంగనాథ స్వామి ఆశీసులు పులి వెందుల ప్రజలందరిపై సదా ఉండాలని ప్రార్థించారు. ఈ కార్య క్రమంలో ఆలయ నిర్వహకులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# నాణ్యత డొల్ల.. రోడ్లు గుల్ల

## -సీఎం ఇలాకాలో ప్యాచ్ వర్క్ రోడ్లలో నాణ్యత కరవు





**శాంతిపురం- సూర్య వాస్తవం :** తన సొంత నియోజకవర్గంలో పర్యటించడానికి గత నెలాఖరులో ఇంకేమిటి నారా చంద్రబాబు కుప్పంకు విచ్చేశారు. ముఖ్యమంత్రి వస్తున్నారని ఆఘమేఘాల మీద జాతీయ రహదారి 42పై గుంతలను పూడ్చే కార్యక్రమానికి జాతీయ రహదారుల అధికారులు శ్రీకారం చుట్టారు. కానీ ఆ వేసిన రోడ్లు ముఖ్యమంత్రి వెళ్ళిన మూడు రోజులకే కంకర తేలాయి. కుప్పం నుంచి శాంతిపురం వరకు జాతీయ రహదారిపై ఏర్పడిన గుంతలకు ప్యాచ్ వర్క్‌ను నామమాత్రంగా చేపట్టారు. నాణ్యతకు తిలోదకాలు ఇచ్చి మమ అనిపించారు. అంతేకాదు సాక్షాత్తు ముఖ్యమంత్రి నివాసం ఉంటున్న శివపురం వద్ద వేసిన ప్యాచ్ వర్క్ లో నాణ్యత లేకపోవడం గమనార్హం. అయితే ఎన్‌హెచ్ఏఐ అధికారులు వేసిన ఈ ప్యాచ్ వర్క్‌లపై సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

## ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలి

### - ఎస్ఐ అనిల్ కుమార్



**సింహాద్రిపురం - సూర్య వాస్తవం :** ప్రస్తుత సమాజంలో జరుగుతున్న దొంగతనాలు దృష్టిలో పెట్టుకొని, మండల వ్యాప్తంగా ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని, 'ఎస్ఐ అనిల్ కుమార్' సూచించారు. శనివారం స్థానిక పోలీస్ స్టేషన్లో ఆయన మాట్లాడుతూ, గ్రామాల్లో ఎవరైనా బంగారు ఆభరణాలకు, మెరుగు పెడతామని, గ్యాస్, బీరువాలు, రిపేర్ చేస్తామంటూ, వస్తున్న వారి పట్ల అప్రమత్తంగా ఉండాలని, అలాగే పెళ్లిళ్లు, శుభకార్యాల నిమిత్తం ఎవరైనా వెళ్లేటప్పుడు, పోలీస్ స్టేషన్లో, సమాచారం ఇవ్వాలని ఎవరైనా ఊరిలో అనుమానంగా కనిపించిన, వెంటనే ఈ నెంబర్ '9121100613' కాల్ చేసి సమాచారం ఇవ్వాలని, నిరంతరం ప్రజలకు అందు బాటులో, ఉంటానని ఏ సమస్య వచ్చినా పోలీస్ స్టేషన్ నిర్భయంగా రావచ్చును ఆయన తెలిపారు.

## పాదయాత్రగా సుఖమయం కావాలి



**సింహాద్రిపురం - సూర్య వాస్తవం :** పాదయాత్రగా గంటాపురం కడప జిల్లా సింహాద్రిపురం మండలం గురజాల భక్త బృందం గంటా పురం శ్రీ అవధూత అప్పస్వామి ఆలయానికి బయలుదేరారు. గురజాలలో శ్రీ అవధూత అప్పస్వామిని గ్రామస్తులు ఆరాధ్య దైవంగా ఆరాధిస్తారు. కాగా ఇక్కడ తిరిగిన స్వామి గంటా పురంలో జీవా సమాధిలోకి ప్రవేశించారు. దీంతో గ్రామస్థులు అయ్యనూను భక్తి శ్రద్ధలమధ్య ఆరాధించడం జరుగుతోంది. కాగా సత్యసాయి జిల్లా బత్తలపల్లి మండలం ఘంటాపురం అవధూత అప్పస్వామి ఆలయం వరకు పాదయాత్రగా గురజాల భక్తులు పాదయాత్రగా బయలుదేరి వెళ్ళారు.

## వికసిత్ భారత్ శిక్షా అధిష్టాన్-2025'

# బిల్లును వెనక్కి తీసుకోవాలి

- కేంద్ర బడ్జెట్లో విద్యకు 10శాతం నిధులు కేటాయించాలి
- విశ్వవిద్యాలయ స్వయం ప్రతిపత్తి రక్షించి, విద్యలో సామాజిక న్యాయం హామీ ఇవ్వాలి
- ఇది రాజ్యాంగ స్ఫూర్తికి భిన్నంగా, రాష్ట్రాల హక్కులు కాలరాయడమే
- ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో రాయదుర్గం పట్టణంలో వినాయక కూడలిలో నిరసన
- ఏఐఎస్ఎఫ్ అనంతపురం జిల్లా కోశాధికారి ఆంజనేయులు



**రాయదుర్గం - సూర్య వాస్తవం :** ఏఐఎస్ఎఫ్ జాతీయ సమితి పిలుపులో భాగంగా వినాయక సర్కిల్ నందు విక సిత్ భారత్ శిక్షా అధిష్టాన్-2025' బిల్లును వ్యతిరేకిస్తూ ఫ్లకార్డులతో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ అనంతపురం జిల్లా కోశాధికారి ఆంజనేయులు మాట్లాడుతూ విద్యారంగంలో సంస్కరణలు చేపడతామని చెబుతూ, కేంద్ర ప్రభుత్వం ఇటీవల 'వికసిత్ భారత్ శిక్షా అధిష్టాన్--2025' బిల్లును తీసుకొచ్చింది. ఈ బిల్లు ద్వారా ఉన్నత విద్యపై కేంద్రం నియంత్రణ చేస్తూ విద్యా రంగంలో సంస్కరణలు చేపడతామని చెబుతూ, రాజ్యాంగ స్ఫూర్తికి భిన్నంగా, రాష్ట్రాల హక్కులను కాలరాస్తూ, యూనివర్సిటీల అభివృద్ధి కోసం ఏర్పడిన యూజీసీ, ఏఐసీటీఈ, ఎన్‌సీటీఈలను రద్దు చేసి, వీటిని హెచ్ఈసీఐ పేరుతో ఒకే గొడుగు కిందకు తీసుకురావడం ద్వారా విద్య కేంద్రీకరణకు కేంద్రం పాల్పడుతోంది. అంతే కాదు. ఈ బిల్లుతో విద్య కార్పొరేటీకరణ, వ్యాపారీకరణ చేస్తూనే, 'జ్ఞాన వ్యవస్థ' పేరుతో తన ఆర్ఎస్ఎస్ హిందుత్వ ఎజెండాను దేశంలో అమలు చేయడానికి బీజేపీ ప్రయత్నిస్తోంది. వికసిత్ భారత్ వినియమన్ పరిషత్ (నియంత్రణ), వికసిత్ భారత్ శిక్షా గుణవత్ పరిషత్ (అక్రిడేషన్),వికసిత్ భారత్ శిక్షా మానక్ పరిషత్ (ప్రమాణాలు)...' లౌకిక వ్యవస్థకు విభిన్నంగా విద్యార్థి హక్కులను కాలరాస్తూ కార్పొరేట్లకు అనుగుణమైనవిగా ఉన్నవి, ఇప్పటికే యూనివర్సిటీ స్థాయిలో విద్యార్థుల పైన ప్రొఫెసర్ల పైన భాషా ప్రాంతం కులం పేరుతో విభిన్న స్థాయిల్లో దాడులు జరుగుతున్నాయి .ఆయా రాష్ట్రా ల్లో ఉన్నటువంటి విద్యార్థులు ఆయా విశ్వవిద్యాలయాల్లో 90 శాతం మంది ఆ రాష్ట్రానికి చెందిన వారై ఉండి కేంద్ర సంస్థలలో అధి కారం ఉండడం ద్వారా విద్యార్థులు తమ సమస్యలను కేంద్రం దృష్టికి ఎప్పుడు తీసుకెళ్తారు. లేదా యూనివర్సిటీల్లో కేటాయించే గ్రాంట్లు, పీహెచ్డీ స్కాలర్ల కేటాయింపుల్లో, లేదా ఇప్పటికే రాష్ట్రంలో ప్రవేట్ యూనివర్సిటీలో ఉద్భవించి ఇష్ట రాజ్యాంగ నడుపుతున్న అటానమస్ బాడీలు విద్యా వ్యాపారాన్ని అరికట్టాల్సిన ప్రభుత్వాలు వికసిత్ భారత్ శిక్ష అధిష్టానం అంటూ కార్పొరేట్ల విద్యా సంస్థల బిల్లుగా తీసుకురావడం ఉన్నత విద్య విధంశమేనని అన్నారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన బిల్లును ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు లేని పక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమం నిర్వ హిస్తామని కేంద్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు.. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నియోజవర్గ ఉపాధ్యక్షులు రాజు తరుణ్ నియోజకవర్గ నాయకులు భాను ప్రకాష్ తరుణ్ విష్ణు శ్రీధర్ రాజేష్ బాలు వినయ్ తదితరులు పాల్గొన్నారు.

## మధ్యాహ్న భోజనం నాణ్యతగా అందించాలి

### - చంద్రపల్లి, హుసేనాపురం స్కూళ్లని ఆకస్మిక తనిఖీకీ చేసిన మండల బీజేపీ అధ్యక్షులు కే.బి. దామోదర్ నాయుడు



**ప్యాపిలి- సూర్య వాస్తవం:** రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాన్ని శనివారం చంద్రపల్లె ప్రాథమిక పాఠశాల,హుసేనాపురం హైస్కూల్‌లలో ప్యాపిలి మండల బిజెపి అధ్యక్షులు కెబి. దామోదర్ నాయుడు ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలల్లో మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి, విద్యార్థులతో కలిసి భోజనం చేసి సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ విద్యార్థులను దృష్టిలో ఉంచుకొని మధ్యా హ్న భోజన పథకాన్ని తనిఖీ చేయడం జరిగిందని మధ్యాహ్న భోజనం నిర్వా హకులు బాధ్యతతో నాణ్యమైన భోజనాన్ని అందించడాన్ని అభినందిస్తున్నాన న్నారు. ఇకపై మండలంలో వారంలో రెండు రోజులు ఏదో ఒక పాఠశాలలో ఆకస్మిక తనిఖీలు చేస్తా మని నాణ్యత లోపిస్తే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి చర్యలు తీసుకునేలా చేస్తామన్నారు.

## ఈ సారైనా రంజాన్ తోఫా ఇచ్చి మాట నిలుపుకోండి

### - బాకే హబీబుల్లా డిమాండ్...



**అనంతపురం - సూర్య వాస్తవం:** కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి ముస్లింలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో ఘోరంగా విఫలమైందని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా గ్రీవెన్స్ సెల్ అధ్యక్షులు బాకే హబీబుల్లా తీవ్రంగా విమర్శించారు. ఆయన మీడియాతో మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ముస్లిం ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను కూటమి నాయకులు గాలి కొదిలే శారని మండిపడ్డారు. ముఖ్యంగా "ప్రజాగళం" ఉమ్మడి మేనిఫెస్టోలో పండుగ కానుకలు ఇస్తామని ప్రకటించి నప్పటికీ గత రంజాన్ పండుగకు ప్రభుత్వం ఎటువంటి పండుగ తోఫా ఇవ్వలేదు. ఈ నెలలో ప్రారంభమవుతున్న రంజాన్‌కు ఈసారైనా పండుగను తోఫా ఇచ్చి మాట నిలుపుకోవాలని డిమాండ్ చేశారు. ఇక మైనార్టీలకు 50 ఏళ్లకే పెన్షన్ ఇస్తామన్న హామీ అతీగతీ లేదు. ముస్లింలకు ఎటువంటి షరతులు లేకుండా ఇస్తామన్న 'పెళ్లి కానుక' పథకం అమలు కావడం లేదు. అందరితో పాటు ముస్లిం మహిళలకు నెలకు రూ. 1,500 ఆర్థిక సాయం, నిరుద్యోగ యువతకు నిరుద్యోగ భృతి వంటి హామీలు కాగితాలకే పరిమితమయ్యాయి. ఇక నూర్ బాషా కార్పొరేషన్‌కు 100 కోట్లు కేటాయిస్తామన్న హామీని ప్రభుత్వం విస్మరించింది. ముఖ్యంగా లోకేష్ తన పాదయాత్రలో ఇచ్చిన 'ఇస్లామిక్ బ్యాంక్' హామీ ఎటు పోయిందని ఆయన ప్రశ్నించారు. కేవలం ముస్లింలకే కాకుండా.. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మహిళలు మరియు విద్యార్థులకు కూడా ఈ ప్రభుత్వంలో న్యాయం జరగడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వం వచ్చి రెండు సంవత్సరాలు కా వస్తున్న వారు ఇచ్చిన హామీలు అమలు చేయకపోవడం శోచనీయం ఇప్పుడైనా హామీలన్నీ అమలు చేసి మాట నిలబెట్టుకోవాలని డిమాండ్ చేస్తున్నామని ఆయన తెలిపారు.



## రాజముద్ర కల్గిన పాస్ పుస్తకాలు పంపిణీ

### - రైతుల కళ్లల్లో ఆనందం - ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ

**గార్లదిన్నె - సూర్య వాస్తవం:** శింగనమల మండలంలోని చెన్నవరం గ్రామ రైతులకు సంబంధించిన వ్యవసాయ భూముల వద్దకు వెళ్లి రాజముద్ర కలిగిన పాస్ పుస్తకాలు ను ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ పంపిణీ చేశారు.ఈ సందర్భంగా రైతులతో నేరుగా మాట్లాడి, రైతుల సమస్యలును అడిగి తెలుసుకున్నారు. ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే భూముల టైటిల్ చట్టాన్ని రద్దు చేయడమైనది. అలాగే వైసీపీ ప్రభుత్వ హయాంలో భూ యజమానులుకు తెలియకుండా సంబంధం లేని వ్యక్తులు పేర్లు భూముల యజమానులు గా ఆన్ లైన్ యందు నమోదు చేశారు. అస్తవ్యస్తంగా భూముల వివరాలు పొందుపరచడం జరిగినది. కూటమి ప్రభుత్వం గత ప్రభుత్వ తప్పిదాలు సరి చేసి, రాజకీయ గుర్తులు, ఫొటోలు లేకుండా, రాజముద్ర తో పట్టాదారు పాస్ పుస్తకాలు అందించడం పట్ల రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారని ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ తెలిపారు. భూముల వద్దకు స్వయంగా ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ వచ్చి, పాస్ పుస్తకాలు పంచడం, సమస్యలు ను అడిగి తెలుసుకోవడంతో రైతులు చాలా సంతోషం వ్యక్తం చేశారు. తాతల కాలం నుండి ఉన్న భూముల కు గత వైసీపీ ప్రభుత్వం ఫొటోలు, రాజకీయ గుర్తులు ఇవ్వాలని చూసింది. కూటమి ప్రభుత్వం మీ భూమి-మీ హక్కు గా రాజముద్ర పట్టాదారు పాస్ పుస్తకాలు ఇవ్వడం రైతుల పట్ల గౌరవాన్ని తెలియ జేస్తుందని ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ గారు పేర్కొన్నారు. అనంతరం రైతులు తాగునీటి సమస్యను ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీకి తెలుపగా వెంటనే అధికారులను సమస్యను పరిష్కరించాలని ఆదేశించారు.

## దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయండి

### - సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు రమేష్



**గుత్తి - సూర్య వాస్తవం :** గుత్తి పట్టణంలో పౌరసరఫరాల స్టాక్ పాయింట్ వద్ద దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు రమేష్ పిలుపునిచ్చారు. గుత్తిలోని పౌరసరఫరాల స్టాక్ పాయింట్ వద్ద శనివారం నిరసన నిర్వ హించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్ ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. సమస్యల పరిష్కారం కోసమే ఈ నెల 12న దేశవ్యాప్త సమ్మె చేపడుతున్నట్లు తెలిపారు. ఈ నిరసనలో పలువురు కార్మికులు పాల్గొన్నారు.

# ఎన్‌హెచ్ 565 ఆక్రమణల తొలగింపునకు రంగం సిద్ధం

## - సాయినాథ్ కన్‌స్ట్రక్షన్





**దక్కిలి – సూర్య వాస్తవం:** దక్కిలి మండలంలో జాతీయ రహదారి 565 ప్రయాణ మార్గంలో రోడ్డుకి ఇరువైపులా ఆక్రమణలు తొలగిస్తున్నట్లు సాయినాథ్ కన్‌స్ట్రక్షన్ ప్రాజెక్ట్ మేనేజర్ ఏ.యశ్వంత్ మాట్లాడారు. శనివారం వారు జాతీయ రహదారి మార్కింగ్‌ను పునఃపరిశీలన సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ ఎన్.హెచ్ 565 ఏర్పేడు నుండి పెంచలకోన వరకు 84 కిలోమీటర్లు వరకు రోడ్డును పటిష్ట పరుస్తున్నట్లు అందులో భాగంగా జాతీయ రహదారి వెంబడి సిసి రోడ్డు నిర్మించిన దగ్గర రోడ్డుకి ఇరువైపులా సైడ్ కాలువలు ఏర్పాటు జరిగినట్లు వాటిపై దక్కిలి మండలంలో 150 షాపులు, 20 నివాస గృహాలు నిర్మించున్నారని వారందరికీ కూడా రెండు మూడు రోజుల్లో తాకీదులు జారీ చేసి వారు స్వచ్ఛందంగా తొలగించుకునే విధంగా వారికి తెలియజేస్తున్నట్లు మాట్లాడారు. సైడు కాలువలు పై ఆక్రమణదారులు తొలగించుకుంటే దక్కిలి తహశీల్దార్, సబ్ ఇన్స్పెక్టర్, ఎంపీడీవో, మండల సర్వేయర్ సహకారంతో ఆక్రమణలు యంత్రాలతో తొలగిస్తామన్నారు. అదేవిధంగా ఎన్‌హెచ్ 565 వెడల్పు ప్రస్తుతం 30 మీటర్ల వరకు అందుకు సంబంధించి ఇప్పటికే మార్కింగ్ ఇవ్వడం కూడా జరిగిందని మార్కింగ్ ఇచ్చిన దానికంటే ఇరువైపులా మరో రెండు మీటర్లు బఫర్ జోన్‌గా ఉంద న్నారు. నేషనల్ హైవేపై ఆక్రమణలు మూలంగా తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయని, ప్రతి ఆరు నెలలకు ఒకసారి జాతీయ రహదారిని సాటిలైట్ సర్వే చేస్తున్నారని ఆక్రమణలపై సాయినాథ్ కంపెనీ, సంబంధిత అధికారు లకు నిత్యం నేషనల్ హైవే అథారిటీ వారు నోటీసులు ఇస్తున్నట్లు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ క్రమంలో తక్షణం ఆక్రమణలు తొలగింపుకు ఉపక్రమిస్తున్నట్లు వారు మాట్లా డారు. రాపూరు మండలంలో 180, వెంకటగిరి మండలం లో 263 ఆక్రమణలు జరిగినట్లు వారు నిర్ధారించారు. ఈ సందర్భంగా ఆక్రమణల తొలగింపుకు స్థానికులు, ఆక్రమణ దారులు సహకరించాలన్నారు. ఈ సర్వే బృందంలో సాయినాథ్ కన్‌స్ట్రక్షన్ తనిఖీ మేనేజర్ ఏ.హేమంత్ రావు, కంపెనీ ఇంజనీర్ పి.మాల్యాద్రి తదితరులు ఉన్నారు.



# పట్టపగలే మహిళ మెడలో బంగారు చైన్ లాక్కెళ్లిన దొంగలు

**- బంగారు, వెండి పాలిష్ పెడతామని ఆశ చూపిన దొంగలు**
**- సంఘటనా స్థలాన్ని పరిశీలించిన డిఎస్‌పి మురళి నాయక్**



**సింహాద్రిపురం – సూర్య వాస్తవం :** మండల కేంద్రమైన సింహాద్రిపురంలో పట్టపగలే మహిళ మెడలో నుంచి బంగారు గొలుసు లాకెళ్లిన సంఘటన చర్చనీయాంశంగా మారింది. శనివారం ఉదయం సింహాద్రిపురం గ్రామంలోని వేణుగోపాలస్వామి వీధికి చెందిన రంగనాయకమ్మనే మహిళ ఇంటి వద్దకు ఇద్దరు కొత్త వ్యక్తులు వచ్చి బంగారు, వెండి, ఇత్తడి, రాగి వస్తువులకు పాలిష్ పెడదామని చెప్పారు. దీంతో ఆంజనేయస్వామి ఆలయ అర్చకులు శ్రీనివాసచార్యులు భార్య రంగనాయకమ్మ రాగి వస్తువుకు పాలిష్ పెట్టడం చేయించింది. మాటల్లో పెట్టిన అగంతకులు ఆమె మెడలోని మూడు తులాల బంగారు గొలుసును దాదాపు రూ 4 లక్షలు పైచిలుకు చేసే గొలుసును మెడలో నుంచి బలవంతంగా లాకెళ్ళారు. దీంతో బాధితురాలు గట్టిగా అరిచినప్పటికీ బైకుపై స్పీడ్‌గా వెళ్లారు. ఇందులో ఓ వ్యక్తి హెల్మెట్ ధరించగా మరో వ్యక్తి సాధారణంగా వచ్చారు. బాధితుల కథనం మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై అనిల్ కుమార్ తెలిపారు. అనుమానాస్పద వ్యక్తులు వస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలని తెలిపారు.

దొంగతనం చోరీ జరిగిన విషయం తెలుసుకున్న డిఎస్‌పి సింహా ద్రిపురం పోలీస్ స్టేషన్‌కి వెళ్లి దొంగతనం జరిగిన ఇంటి పరిసర ప్రాంతాలను క్షుణంగా పరిశీలించారు. గ్రామా లలో అనుమానాస్పద వ్యక్తులు తిరిగినప్పుడు వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని పులివెందుల డిఎస్పి మురళి నాయక్ సూచించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామాలలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని... మరి ముఖ్యంగా కొత్త వ్యక్తులపై చాలా జాగ్రత్తగా ఉండాలి అన్నారు. బంగారు, వెండి, రాగి వస్తువులకు మెరుగులు దిద్దుతామని చెపితే ఏమాత్రం నమ్మవద్దు అన్నారు. అలాంటి వారిపై వెంటనే పోలీ సులకు సమాచారం ఇవ్వాలన్నారు. సిసి ఫుటేజ్, సెల్ టవర్ లోకేషన్ ఆధారంగా దొంగలను గుర్తించే పనిలో ఉన్నామన్నారు. ఈయన వెంట పులివెందుల ట్రాఫిక్ సిఐ హాజీవలి, ఎస్ఐ అనిల్ కుమార్ ఉన్నారు.

# సహకార సంఘాలు అభివృద్ధి చెందాలంటే పాత బకాయిలు వసూలు చేయాలి

## - పీఏసీఎస్ ఛైర్మన్‌ల శిక్షణలో ఏడీసీసీ ఛైర్మన్ కేశవరెడ్డి





**శ్రీ సత్యసాయి బ్యూరో – సూర్య వాస్తవం:** జిల్లాలోని సహకార సంఘాలు అభివృద్ధి చెందాలంటే రైతులకు గతంలో ఇచ్చిన పాత బకాయిలను వసూలు చేయాలని ఉమ్మడి అనంతపురం జిల్లా ఏడీసీసీ ఛైర్మన్ ముంటిమడుగు కేశవరెడ్డి పేర్కొన్నారు. శనివారం శ్రీ సత్యసాయి జిల్లా కేంద్రంలోని సహకార కేంద్ర కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సహకార యూనియన్ విజయవాడ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశానికి కేశవరెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఈ కార్యక్రమా నికి విశిష్ట అతిథిగా మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి హాజరయ్యారు. రాయలసీమ కోఆపరేటివ్ ట్రైనింగ్ సెంటర్, ఉమ్మడి అనంతపురం నుండి ఏపీసీఎస్ చట్టం 1964 యొక్క ముఖ్య నిబంధనలపై వర్క్‌షాప్ నిర్వహిస్తున్నట్లు కేశవరెడ్డి పేర్కొన్నారు.

ఈ సందర్భంగా ఏడీసీసీ ఛైర్మన్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుతో పాటు నియోజకవర్గాలలోని ఎమ్మెల్యేలు మనపై ఎంతో నమ్మకం ఉంచి సింగిల్ విండో అధ్యక్షులుగా నియమించారనిఅందువల్ల వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా మనమందరం కష్టపడి సహకార సంఘాల అభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. సహకార సంఘాలు అభివృద్ధి బాటలో పయనించాలంటే గతంలో రైతులకు ఇచ్చిన పాత బకాయిలను వసూలు చేయడంలో మనమందరం కీలక పాత్ర పోషించాలని సూచించారు.

ఈ. కార్యక్రమంలో డీసీఎంఎస్ ఛైర్మన్ వెంకటేశులు, డీసీఓ కృష్ణా నాయక్, సీఈఓ సురేఖ రాణి, ఎక్స్ సీఈఓ నరసింహా రెడ్డి, శ్రీ సత్య సాయి జిల్లాలోని సింగిల్ విండో అధ్యక్షులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు ఆరోగ్యకరమైన ఆహారం అందేలా చూడాలి

## - ఫుడ్ కమిషన్ రాష్ట్ర ఛైర్మన్ చిత్త విజయ ప్రతాపరెడ్డి



**తొండూరు – సూర్య వాస్తవం :** విద్యార్థులకు ఆరోగ్యకరమైన ఆహారం అందేలా చూడాలని ఫుడ్ కమిషన్ రాష్ట్ర ఛైర్మన్ చిత్త విజయ ప్రతాపరెడ్డి అధికారులకు సూచించారు. కడప జిల్లా తొండూరు మండల కేంద్రంలో అంబేద్కర్ గురుకుల పాఠశాలను రాష్ట్ర ఫుడ్ కమిషనర్ విజయ ప్రతాప్ రెడ్డి శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనం, అల్పాహారం, తాగునీరు, వంటగది నిర్వహణ, తదితర అంశాలను ఆయన సమగ్రంగా పరిశీలించారు. గురుకులంలో విద్యార్థులకు అందిస్తున్న భోజన నాణ్యత, మెనూ పాటింపు, వంట సామగ్రి నిల్వ, శుభ్రత వంటి అంశాలపై ప్రత్యేకంగా దృష్టి పెట్టారు. అలాగే విద్యార్థులతో మాట్లాడి భోజనం నాణ్యతపై వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు. అనంతరం ఆయన వంటగది,స్టోర్ రూమ్,డైనింగ్ హాల్‌ను పరిశీలించి మంచి పోషకాహారం అందించడం అత్యంత కీలకమన్నారు. విద్యార్థులకు ఆరోగ్యకరమైన ఆహారం అందేలా అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గురుకుల ప్రిన్సిపాల్, వంట సిబ్బంది, సంబంధిత శాఖ అధికారులు పాల్గొన్నారు.

# శ్రీ సరస్వతి విద్యా మందిరానికి రెండున్నర లక్షల విరాళం

## - అందజేసిన యువనేత గుమ్మనూరు ఈశ్వర్



**పామిడి– సూర్య వాస్తవం :** పామిడి పట్టణం తలవాల కట్ట సమీపాన శ్రీ సరస్వతి విద్యా మందిరం (నిట్టూరు నిలయం )ఇటీవల గుంతకల్లు నియోజకవర్గం శాసన సభ్యులు గుమ్మనూరు జయరాం తనయుడు పామిడి ఇంచార్జ్ గుమ్మనూరు ఈశ్వర్ చేతుల మీదుగా గొప్పగా ప్రారంభోత్సవం జరిగింది. ఇంతమంచి కార్యక్రమం లో మేము కూడా భాగస్తులం అవుతామంటూ సరస్వతి విద్యా మందిరం నూతన భవనాల నిర్మాణానికి తమ వంతుగా 2 లక్షల 50వేల రూపా యలు విరాళం అందిస్తామని ప్రకటించడం జరిగింది శనివారం పాఠశాల కమిటీ సభ్యులకు యువనేత గుమ్మనూరు ఈశ్వర్ గారు 2లక్షల 50వేల రూపాయలు అందించడం జరిగింది. పాఠశాల యాజమాన్యం గుమ్మనూరు, గుమ్మనూరు ఈశ్వర్ కి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో ప్రెసిడెంట్ బొల్లు శ్రీనివాస రెడ్డి, క్లస్టర్ ఇంచార్జ్ జింకల సంజీవ, మాజీ మున్సిపల్ ఛైర్మన్ గౌస్ పీరా, పాఠశాల కమిటీ సభ్యులు బసవ రాజు, బాలనాగరాజు గుప్తా, అంగజాల సుదీర్, చంద్రశేఖర్, టీడీపీ నాయకులు సంజీవ, వాల్మీకి అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# దొంగతనం కేసులో నిందితుల అరెస్టు

## - వివరాలు వెల్లడించిన సీఐ నరసింహులు



**వేంపల్లె – సూర్య వాస్తవం :** దొంగతనం కేసులో నిందితు లను అరెస్టు చేసినట్లు వేంపల్లె సీఐ నరసింహులు వివరాలు వెల్లడిం చారు. నామ నాగరాజు, కుమారుడు నామ నరసింహ వృత్తి రీత్యా, డెలివరీ బాయ్ మరొకరు మైనర్, వేంపల్లి పట్టణంలోని కొమ్మది వీధి, చైతన్య స్కూల్ వెనుక నివాసం ఉన్న గ్రామంలో, కుంటి రఘునాథరెడ్డి అనే వ్యక్తి ఇంటి తాళం పగలగొట్టి ఇంటిలోకి ప్రవేశించి అల్మారోలో ఉన్న డబ్బులు, చీరలు దొంగలించినట్లు వెల్లడించారు. వీరిని శనివారం 9:50 గంటల ప్రాంతంలో హనుమాన్ సర్కిల్ వద్ద నిందితులను అదుపులోనికి తీసుకొని అరెస్టు చేశారు. వీరి వద్ద నుండి దొంగలించబడిన 25 వేల నగదు 11 చీరలు (22000) మొత్తం విలువ 47 వేలు స్వాధీనం చేసుకున్నారు. అనంతరం వారిని పులివెందుల కోర్టు ద్వారా రిమాండ్‌కు తరలించారు. ఈ కార్యక్రమంలో తిరు పాల్ నాయక్, కోర్టు కానిస్టేబుల్ శ్రీనివాసులు, సిబ్బంది పాల్గొన్నారు.

# అఖిల భారత రెడ్డి సంఘంలో పలువురు నియామకాలు

- అన్నమయ్య జిల్లా అధ్యక్షులుగా బి.యోగేంద్రరెడ్డి
- ఉపాధ్యక్షులుగా యం. గురు ప్రసాద్ రెడ్డి
- దువ్వూరు మండల రైతు విభాగం ప్రధాన కార్యదర్శిగా వీర ప్రతాపరెడ్డి
- ఏబిఆర్ఎస్ రాష్ట్ర అధ్యక్షులు నారుపల్లె జగన్ మోహన్ రెడ్డి



**కడప – సూర్య వాస్తవం:** అఖిల భారత రెడ్డి సంఘంలో పలువురిని నియమించినట్లు అఖిల భారత రెడ్డి సంఘం రాష్ట్ర అధ్యక్షులు నారుపల్లె జగన్ మోహన్ రెడ్డి తెలిపారు. శనివారం ఆయన మాట్లాడుతూ అఖిల భారత రెడ్డి సంఘం లో పలువురిని నియమించి వారికి నియామక పత్రాలు అందజేసినట్లు ఆయన తెలిపారు. అన్నమయ్య జిల్లా అధ్యక్షులుగా బరకం యోగాంద్రారెడ్డి, అన్నమయ్య జిల్లా ఉపాధ్యక్షులుగా మజ్జిగ గురు ప్రసాద్ రెడ్డిలను నియమించినట్లు జగన్మోహన్ రెడ్డి తెలిపారు. వైయస్సార్ కడప జిల్లా దువ్వూరు మండలానికి చెందిన బాసిరెడ్డి వీర ప్రతాప రెడ్డిని మండల రైతు విభాగం ప్రధాన కార్యదర్శిగా నియ మించినట్లు రాష్ట్ర అధ్యక్షులు జగన్ మోహన్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా రెడ్డి సంఘం రాష్ట్ర నాయకులు మాట్లా డుతూ వివిధ పదవులు పొందిన వారికి అఖిల భారత రెడ్డి సంఘం తరపున హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. తమ నాయకత్వంలోరాష్టంలో రెడ్డి యువత, మహిళలు ఐక్యంగా ముందుకు సాగి, సమాజాభివృద్ధి దిశగా మరింత కృషి చేస్తారని మనస్ఫూర్తిగా ఆశిస్తున్నామని తెలిపారు.

**రెడ్డి సమాజం ఐక్యమే మన బలం**

మన సేవా ప్రయాణం విజయవంతం కావాలని హృదయపూర్వకంగా కోరుకుంటున్నానని తెలిపారు. పదవులు పొందిన వారు మాట్లాడుతూ మా మీద నమ్మకంతో పదవులు ఇచ్చినందుకు రాష్ట్ర అధ్యక్షులు నారుపల్లె జగన్ మోహన్ రెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మురుకూటి రామ భూపాల్ రెడ్డి, రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు పొన్నపురెడ్డి శకుంతలరెడ్డి, ఇతర రాష్ట్ర, జిల్లాల నాయకులకు కృతజ్ఞతలు తెలియజేశారు.

# ప్రతి కార్యకర్త, నాయకులకు వైసీపీ ఎప్పటికీ అండగా ఉంటుంది

- ఎవరు అధైర్యపడాల్సిన అవసరం లేదు
- తాడేపల్లిలో మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డిని కలిసిన వైసీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడికోట శ్రీకాంత్ రెడ్డి,
- అన్నమయ్య జిల్లా ఎంపీపీల సంఘం అధ్యక్షులు మద్దిరేవుల సుదర్శన్ రెడ్డి



**లక్కిరెడ్డిపల్లి – సూర్య వాస్తవం:** వైసీపీ ప్రతి కార్యకర్త, ప్రతి నాయకుడికి అండగా ఉంటుందని, ఎవరు అధైర్య పడాల్సిన అవసరం లేదని, గ్రామస్థాయి నుండి మండల స్థాయి మొదలుకొని నియోజకవర్గస్థాయి వరకు పార్టీని బలోపేతం చేసే దిశగా ప్రతి కార్యకర్త అడుగులు వేయాలని మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి వైఎస్ఆర్సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడికోట శ్రీకాంత్ రెడ్డి అన్నమయ్య జిల్లా ఎంపీపీల సంఘం అధ్యక్షులు మద్దిరేవుల సుదర్శన్ రెడ్డిలకు సూచించారు. విజయవాడ తాడేపల్లిలోని తన నివాసంలో మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డిని కలిసి పార్టీ కార్యకర్తలు, నాయకులపై జరుగుతున్న దాడులు, బెదిరింపులపై వారు జగన్మోహన్ రెడ్డికి వివరించారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ రెడ్డి, సుదర్శన్ రెడ్డి కలిసి జగన్మోహన్ రెడ్డిని దుశాలువాలతో సత్కరించారు. మున్ముందు మంచి రోజులు వస్తాయని, ప్రతి కార్యకర్త, నాయకులు కలిసి వైసీపీ బలోపేతానికి కృషి చేయాలని జగన్మోహన్ రెడ్డి సూచించినట్లు వారు తెలిపారు. అనంతరం లక్కిరెడ్డిపల్లె సాక్షి విలేకరి నరసింహరాజుపై గుర్తు తెలియని వ్యక్తులు రాత్రి సమయంలో దాడికి యత్నించిన సంఘటనను జగన్మోహన్ రెడ్డికి వారు వివరించారు. ఈ కార్యక్రమంలో లక్కిరెడ్డిపల్లి మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో నిందితులకు భారీ జరిమానాలు



**డక్కిలి– సూర్య వాస్తవం:** డక్కిలి మండల పరిధిలో ఇటీవల కాలంలో మద్యం తాగి వాహనాల నడుపుతున్న వారిపై సబ్ ఇన్స్పెక్టర్ శివశంకర్ 16 మందిపై డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదు చేయటం జరిగింది. వారందరిని శనివారం వెంకటగిరి జూనియర్ న్యాయస్థానమందు హాజరు పరచగా న్యాయమూర్తి విష్ణు వర్మ వారందరిపై రెండులక్ష్మల ముప్పైవేలు రూపాయలు లను జరిమానా విధించారని డక్కిలి సబ్ఇన్స్పెక్టర్ శివశంకర్ తేలిపారు. వివరాలు: ఆటో డ్రైవర్ కి (500 ఆల్కహాల్ పర్సంటేజీ ) ఇరవైఐదు వేలు, నలుగురు బైక్(100 పర్సంటేజీ) వాహనాదరులకి ఒక్కరికి పదివేలు, మరో 11మంది బైక్ డ్రింకర్లకు (300 ఆల్కహాల్ పర్సంటేజీ ) ఒక్కొక్కరికి 15000 రూపాయలు జరిమానాను విధించారు. ఈ సందర్భంగా సబ్ ఇన్స్పెక్టర్ శివశంకర్ మాట్లాడుతూ మద్యం చేవించి వాహనాలు నడిపే వారిపై డ్రంక్ అండ్ డ్రైవ్ యాక్ట్ ప్రకారం కేసు నమోదు చేసి కోర్టుకు హాజరు పరుస్తామని వారిపై కోర్టు ఆల్కహాల్ శాతం రిపోర్టు ప్రకారం మొదట ధపా జరిమానా విధిస్తుందని రెండవసారి పట్టుబడితే రెండింతల జరిమానా విధిస్తారని మూడోసారి అదే వ్యక్తి ఆల్కహాల్ సేవించి పోలీసులకు పట్టుబడితే వారికి జైలు శిక్ష, భారీ జరిమానా, డ్రైవింగ్ లైసెన్స్ వాహ నాలు సీజ్ చేస్తామని హెచ్చరించారు. వాహనాల కలిగి ఉన్న కుటుంబ యాజమానులు మైనర్లకు వాహనాలు ఇవ్వొద్దన్నారు. రోడ్డు వాహన రవాణా భద్రతపై నిరంతరం ప్రత్యేక నిఘా అవగాహన కల్పిస్తున్నామన్నారు. ప్రాణం చాలా ఇలువైనదని భద్రత ప్రమాణాలు పాటించి నడపాలని అది వాహనదారులకు మరియు ఎదుటివారికి సురక్షితమన్నారు. ప్రతి ఒక్క ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించాలని, కార్లు లారీలు బస్సు డ్రైవర్లు తప్పనిసరిగా సీట్ బెల్ట్ ధరించాలి అన్నారు.

# షకీల్ షఫీకు ఘన సత్కారం



అనంతపురం – సూర్య వాస్తవం: అనంతపురం పట్టణంలోని రాష్ట్ర ముతవల్లిల సంఘం అధ్యక్షులు అల్హాజ్ కె.యం. షకీల్ షఫీ ని గవర్నమెంట్ హాజీ అబ్దుల్ మజీద్, డాన్ సాదిక్ ఆధ్వర్యంలో వారి నివాసంలో ఆయనకు పూలమాలలు వేసి, శాలువాతో ఘనంగా సత్కరించారు. ముస్లిం మైనారిటీల సంక్షేమం, వక్ఫ్ ఆస్తుల పరిరక్షణలో రాష్ట్ర ముతవల్లిల సంఘం పోషిస్తున్న పాత్రను ఈ సందర్భంగా కొనియాడారు. అనంతరం సమాజ సేవలో అందరూ భాగస్వామ్యం కావాలని చర్చించారు. ఈ కార్య క్రమంలో ఆమ్ ఆద్మీ పార్టీ నేత మసూద్ భాయ్, తెలుగుదేశం పార్టీ నాయకులు రియాజ్, ఆసిఫ్, హఫీజ్ అస్లాం, మైను, గౌస్, జిలాన్, అల్లాబకాష్ తదితరులు పాల్గొన్నారు.

## ఓజిలి ఇన్‌చార్జి తహశీల్దార్‌గా ఎస్.వి. మధుసూదన్ రాజు బాధ్యతల స్వీకరణ



పెళ్లకూరు– సూర్య వాస్తవం: ఓజిలి మండలం ఇన్‌చార్జ్ తహశీల్దార్‌గా, డిప్యూటీ తహసిల్దార్ ఎస్.వి. మధుసూదన్ రాజు శనివారం అధికారికంగా బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో విధుల స్వీకరణ కార్యక్రమం నిర్వహించారు. ఇప్పటివరకు అదే కార్యాలయంలో డిప్యూటీ తహసిల్దార్‌గా విధులు నిర్వహించిన మధుసూదన్ రాజు, ఇన్‌చార్జ్ తహశీల్దార్‌గా బాధ్యతలు చేపట్టడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు. ఆయనను శాలువాలతో ఘనంగా సన్మానించి స్వీట్లు అందజేశారు. ఈ సందర్భంగా మధుసూదన్ రాజు మాట్లాడుతూ, మండల పరిధిలో ప్రజలు ఎదుర్కొంటున్న రెవెన్యూ సంబంధిత సమస్యలను వేగవంతంగా పరిష్కరించేందుకు పూర్తి స్థాయిలో కృషి చేస్తానని తెలిపారు. ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ, పారదర్శకమైన పాలన అందించడమే తన లక్ష్యమని పేర్కొన్నారు. ఈ కార్య క్రమంలో మానమాల గ్రామానికి చెందిన ఉచ్చూరు హరినాథ్ రెడ్డి, గుర్రంకొండ గ్రామానికి చెందిన మోహన్ రాజు, కోటి రాజు తదితరులు పాల్గొన్నారు.



# జీఎం అవార్డు గ్రహీత స్టేషన్ మాస్టర్‌కు సన్మానం

**గుత్తి – సూర్య వాస్తవం :** గుత్తి రైల్వే స్టేషన్ మాస్టర్ సురేష్‌కి శనివారం ఘనంగా సన్మానించారు. ఇటీవల సురేష్ దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ అవార్డును పొందారు. ఈ సందర్భాన్ని పురస్క రించుకొని గుత్తి రైల్వేస్టేషన్లో గుత్తి రైల్వే జంక్షన్ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు విజయభాస్కర్, గౌతమేశ్వర ఆలయ కమిటీ అధ్యక్షుడు శేఖర్ రెడ్డి తదితరులు సురేష్‌ని సన్మానించారు. భవిష్యత్తులో మరిన్ని అవార్డులు సాధించాలని ఆకాంక్షించారు.

# జిల్లా అధ్యక్షుడుని సన్మానించిన ఉపాధ్యక్షుడు



**బ్రహ్మంగారిమఠం– సూర్య వాస్తవం:** తెలుగుదేశం పార్టీ కడప జిల్లా అధ్యక్షులుగా ప్రమాణ స్వీకారం చేసిన భూపేష్ రెడ్డి, కడప జిల్లా టిడిపి ఉపాధ్యక్షులు కానాల మల్లికార్జున రెడ్డిని గజమా లవేసి దృశ్యాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు చెన్నుపల్లి సుబ్బారెడ్డి, సొసైటీ అధ్యక్షుడు సాంబశివారెడ్డి, పూజ శివయ్య యాదవ్, టిడిపి కార్యకర్తలు సుధాకర్, నాగయ్య, పుట్టాల శివ యాదవ్, మస్తాన్, గంగరాజు సూరి, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# మాజీ ఎమ్మెల్యే రఘురామిరెడ్డికి పట్టాభిషేక ఆహ్వానం



**బ్రహ్మంగారిమఠం – సూర్య వాస్తవం:** భూత భవిష్యత్ వర్తమాన కాలాలను సమాజానికి చాటిచెప్పిన జగద్గురు శ్రీ మద్విరాట్ పోతులూరు వీరబ్రహ్మేంద్ర స్వాముల వారి మఠంకు నూతన మఠాధిపతులుగా శ్రీశ్రీశ్రీ వీర ధర్మజ వెంకటాద్రి స్వాములు నియమితులయ్యారు. ఈ నెల 26వ తేదీన జరిగే వారి పట్టాభిషేకం కార్యక్రమంలో పాల్గొనాలని మైదుకూరు మాజీ శాసనసభ్యులు శెట్టిపల్లి రఘురామిరెడ్డికి మఠాధిపతి తమ్ముడు దత్తాత్రేయ స్వామి, బావమ్మర్ది పల్ల కొండు ప్రసాద్ ఆహ్వానపత్రికను అందజేసి ఆహ్వానించారు

# పుట్టా సుధాకర్ యాదవ్‌కు ఘన సన్మానం

- కడప జిల్లా టీడీపీ ఉపాధ్యక్షులు కానాల మల్లికార్జునరెడ్డి



**బ్రహ్మంగారిమఠం – సూర్య వాస్తవం:** మైదుకూరు శాసన సభ్యులు పుట్టా సుధాకర్ యాదవ్‌ను కడప జిల్లా టిడిపి ఉపాధ్యక్షుడు కానాల మల్లికార్జున రెడ్డి ఘనంగా సన్మానించిచారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కడప జిల్లా టిడీపి ఉపాధ్యక్షులుగా ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా తనకు ఈ పదవి రావడానికి గల పుట్టా సుధాకర్ యాదవ్ కృతజ్ఞతలు తెలుపుకుంటూ నిరంతరం తన అడుగుజాడల్లో నడుచుకుంటూ మీరు ఇచ్చిన ఈ బాధ్యతను పార్టీ బలోపేతానికి ఉపయోగపడేలా నిర్వర్తిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో బి.మఠం టీడీపీ మండల అధ్యక్షులు చెన్నుపల్లి సుబ్బారెడ్డి, మండల నాయకులు, టీడీపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

సూర్య వాస్తవం
http://www.suryavastavam.in



## అట్టొర్నీ జనరల్ అఫ్ ఇండియాని కలిసిన జనసేన పులివెందుల సమన్వయకర్త డా. హరీష్



**వేంపల్లె - సూర్య వాస్తవం:** ఎమర్జింగ్ ట్రెండ్స్ ఇన్ క్రిమినల్ ఇన్వెస్టిగేషన్, ఫోరెన్సిక్ సైన్స్, సైబర్ క్రైమ్ నేషనల్ సెమినార్‌లో పాల్గొన డా.హరీష్, ముఖ్య అతిధిగా 16వ ఆటోర్ని జనరల్ అఫ్ ఇండియా ఆర్. వెంకట రమణి, ఆంధ్రప్రదేశ్ హైకోర్టు జడ్జి అవదానం హరిహర నాధ శర్మ, ప్రముఖ న్యాయవాదులు పాల్గొన్నారు. అందులో భాగంగా పులివెందుల జనసేన సమన్వయకర్త డా. హరీష్ ముక్యులుగా పాల్గొన్నారు. న్యాయవ్యవస్థలో న్యాయవాదులు, న్యాయశాస్త్ర విద్యార్థులు ఎదురు కొంటున్న సమ స్యల గురించి చర్చించారు. ఆటోర్నిజనరల్ సేవలను కొని యాడారు. భారతదేశ న్యాయ వ్యవస్థలో న్యాయం కోసం ప్రజలు చాలా కాలం వేచిచూడాల్సి వాస్తుందని, సామాన్య ప్రజలకు సత్వర న్యాయం జరిగే రీతిలో న్యాయవ్యవస్థలో మార్పులు తీసుకు రావాలని కోరారు.

## పల్లె నిద్రలో పోలీసు ఉన్నతాధికారులు

**- ప్రజలు శాంతియుత వాతావరణంలో జీవనం కొనసాగించాలి**

**- పులివెందుల రూరల్ సిఐ వెంకటరమణ**



**సింహాద్రిపురం క్రైమ్ - సూర్య వాస్తవం:** ప్రజలు గ్రామీణ ప్రాంతాలలో శాంతియుత వాతావరణంలో తమ జీవనం కొన సాగించాలని శనివారం రాత్రి సింహాద్రిపురం మండలం అంకాలమ్మ గూడూరు గ్రామంలో నిర్వహించిన పల్లెనిద్ర కార్య క్రమంలో రూరల్ సీఐ రమణ పేర్కొన్నారు. ఈ సందర్భంగా సీఐ రమణ మాట్లాడుతూ ప్రజలు అసాంఘిక కార్యక్రమాలకు దూరంగా ఉండాలని చట్టం పట్ల అవగాహన కలిగి ఉండి, సహచరులతో సోదర భావంతో కలిసి మెలిగి ఉండాలని, ఘర్షణ వాతవరణాలకు దూరంగా ఉండాలని ఎవరైనా అను మానిత వ్యక్తులు తమ గ్రామ పరిసర ప్రాంతాలలో కనిపిస్తే వెంటనే పోలీస్ సిబ్బందికి సమాచారం అందించాలని తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో సింహాద్రిపురం ఎస్ఐ అనిల్ కుమార్, పోలీస్ సిబ్బంది, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రయాణికులకు మెరుగైన సౌకర్యాలు కల్పించడమే లక్ష్యం



**కదిరి– సూర్య వాస్తవం:** తమ సంస్థకు ప్రయాణికులే దేవుళ్ళని, వారికి ఎటువంటి అసౌకర్యం కలగకుండా, మెరుగైన వసతులు కల్పించడమే తమ సంస్థ లక్ష్యమని ఆర్టీసీ సంస్థ కడప జోన్ ఈడీ రాఘవ కుమార్ అన్నారు. శ్రీ సత్యసాయి జిల్లా కదిరి ఆర్టీసీ బస్ స్టేషన్ సహా డిపో గ్యారేజ్ ను శనివారం సందర్శిం చారు. బస్టాండ్, పరిసరాలను పరిశీలించారు. మరుగుదొడ్లు పరిశుభ్రంగా ఉంచాలని నిర్వాహకులను ఆదేశించారు. వేసవి సీజన్ ప్రారంభమవుతున్నందున పులివెందుల, పుట్టపర్తి బస్సులు ఆగే ప్రదేశాల్లో షెడ్లు ఏర్పాటు చేసి ప్రయాణికులకు సౌకర్యం కల్పించాలని సూచించారు. గ్యారేజ్ లోనూ అన్ని విభాగాలను శుభ్రంగా ఉంచాలని పేర్కొన్నారు. పలు చోట్ల అవసరమైన ప్రదేశాల్లో మరమ్మతులు చేపట్టాలని సివిల్ ఇంజ నీరింగ్ విభాగం అధికారులను ఆదేశించారు. సిబ్బందితోనూ మాట్లాడారు. వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అంతకు ముందు ఆయనకు కదిరి డిపో అధికారులు ఘన స్వాగతం పలికారు. జిల్లా ప్రజా రవాణా అధికారి మధుసూదన, ఏఈ రాంబాబు, డీఎం రామకృష్ణ, ట్రాఫిక్ ఇన్ స్పెక్టర్ పెద్దన్న పాల్గొన్నారు.

## కుటుంబ విలువలు, సమాజం పట్ల బాధ్యతను పరిచయం చేస్తున్న వ్యక్తి గరికపాటి

- ఎమ్మెల్యే అమిలినేని
- కళ్యాణదుర్గంలో ఆధ్యాత్మిక ప్రవచన కార్యక్రమానికి వెల్లువెత్తిన జన ప్రవాహం
- గరికపాటిని ఘనంగా సన్మానించిన ఎమ్మెల్యే అమిలినేని, ఆలయ కమిటీ సభ్యులు



**రాయదుర్గం– సూర్య వాస్తవం:** తెలుగు భాషపైన, తెలుగు ప్రజల పైన తనకు ఉన్న అభిమానం సమాజంలో ప్రజలను తన ప్రవచనాల ప్రసంగాలతో మంచి వైపు మార్పు కోసం కుటుంబం విలువలు, సమాజం పట్ల బాధ్యత లాంటి అనేకమైన వాటిని ఆధ్యాత్మిక ప్రవచనాలతో ప్రజలకు తెలియజెస్తున్న గొప్ప వ్యక్తి జ్ఞాన సరస్వతి పుత్రుడు పద్మశ్రీ డాక్టర్ గరికపాటి నరసింహా రావుని ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు పేర్కొన్నారు. కళ్యాణదుర్గం పట్టణంలో శ్రీ పట్టాభి రామస్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు ముగింపు సందర్భంగా నేడు కరణం చిక్కప్ప క్రీడా మైదానంలో పట్టాభి రామస్వామి ఆలయ కమిటీ ఏర్పాటు చేసిన బ్రహ్మశ్రీ గరికపాటి నరసింహారావు ఆధ్యాత్మిక ప్రవచనాల కార్యక్రమానికి విచ్చేసిన గరికపాటి ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు విచ్చేసి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారం భించారు.. ముందుగా భరతనాట్యం, పలు సాంస్కృతిక నాట్యాలతో ఆరంభం అవగా అనంతరం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు గరికపాటిని ఘనంగా సన్మానించారు.. గరికపాటి తన ప్రవచనాలు మన సహస్ర నామం, దశవతార లీలా రామాయణం, కళాతత్వం, కవి సంతోషాలు, అనుభవాలు, రామాయణ బహుముఖ ప్రస్థానం అనే వాటిని ప్రజలకు వినిపించారు..





## ప్రభుత్వ వైద్య కళాశాల సిల్వర్ జూబ్లీ వేడుకలు

**- ముఖ్య అతిథిగా మంత్రి సత్యకుమార్ యాదవ్, ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్ హాజరు**




**అనంతపురం– సూర్య వాస్తవం:** అనంతపురం ప్రభుత్వ వైద్య కళాశాలలోని సెంట్రల్ హాల్‌లో శనివారం నిర్వ హించిన సిల్వర్ జూబ్లీ వేడుకల్లో రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్, అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా సిల్వర్ జూబ్లీ పైలాన్‌కు మంత్రి, ఎమ్మెల్యే భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి సత్యకుమార్ యాదవ్ మాట్లాడుతూ 2000వ సంవత్సరంలో ప్రారంభమైన కళాశాల తొలి బ్యాచ్‌ను స్మరించుకుంటూ, గత 25 ఏళ్లుగా వైద్య విద్యా రంగంలో కళాశాల అందిస్తున్న సేవలను ప్రశంసించారు. గ్రామీణ, వెనుకబడిన ప్రాంతాలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడంలో, సమర్థులైన వైద్యులను తయారు చేయడంలో ఈ కళాశాల కీలక పాత్ర పోషిస్తోందని పేర్కొన్నారు. అనేక మంది పూర్వ విద్యార్థులు దేశ విదేశాల్లో సేవలందిస్తూ కళాశాల ప్రతిష్ఠను పెంచుతున్నారని అభినందించారు. వైద్య విద్యతో పాటు సేవాభావం కూడా సమాజానికి అందేలా ఈ కళాశాల భవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయికి చేరాలని మంత్రి వర్యులు ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కృషితోనే 25 ఏళ్ల క్రితం అనంతపురంలో మెడికల్ కళాశాల ఏర్పాటైందని.. ఆ తర్వాత ఆయన హయాంలోనే పీజీ సీట్లు కూడా వచ్చాయని అన్నారు. వెనుకబడిన అనంతపురం జిల్లాకు మెడికల్ కళాశాల తీసుకొచ్చింది ముఖ్యమంత్రి చంద్రబాబే అన్నారు. ఈ క్యాంపస్ సుమారు 30 ఎకరాల విస్తీర్ణంలో ప్రభుత్వ ఆసుపత్రికి అనుబంధంగా ఉండటం వలన ప్రజలకు ఎంతగానో ఉపయోగపడుతోందన్నారు. ఆ తర్వాత 2014లో పీజీ సీట్లు కూడా వచ్చాయన్నారు. 25 ఏళ్ల పాటు దినదినాభివృద్ధి చెందుతూ అనేక అవార్డులు సాధించే విధంగా కళాశాల మారిందంటే.. ఇక్కడ పని చేసే ఎంతో మంది అధ్యాపకుల కృషి ఉందన్నారు. జిల్లాకు సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి కూడా తమ హయాంలోనే వచ్చిందన్నారు. ఇది పేద ప్రజలకు సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలను అందించడం నిజంగా ఒక వరం అన్నారు. అయితే ఇప్పుడు ప్రభుత్వా సుపత్రిలో రోగుల సంఖ్య భారీగా పెరిగిందని.. 3 వేల మంది అవుట్ పేషేంట్లు, 13 వందల మంది ఇన్ పేషెంట్లు ఉన్నారన్నారు. అందుకే దీనిని 13 వందల పడకల ఆసుపత్రిగా మార్చాలని కోరామన్నారు. వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ జిల్లాపై ప్రత్యేకంగా దృష్టి సారించాలని విజ్ఞప్తి చేశారు. ప్రస్తుతం మెడికల్ కళాశాలలో అధ్యాపకులు ఇతర స్టాఫ్ 441 మంది ఉండాల్సి ఉండగా.. 308 మంది మాత్రమే ఉన్నారని.. ఇంకా 133మంది సిబ్బంది కొరత ఉందన్నారు. వీటిని భర్తీ చేయాలని ఎమ్మెల్యే కోరారు. అలాగే నిర్మాణం పూర్తి చేసుకున్న మహిళా హాస్టల్ ను ప్రారంభించడంతో పాటు నూతన ల్యాబ్ ను ఏర్పాటు చేయాలని మంత్రిని ఎమ్మెల్యే కోరారు. ఈ వేడుకల్లో జీజీహెచ్ ఆర్.ఎం.ఓ డాక్టర్ గుజ్జులా హేమలత, సూపరింటెండెంట్ మల్లీశ్వరి, కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపకులు, వైద్యులు, పూర్వ విద్యార్థులు, ప్రస్తుత విద్యార్థులు, అధికారులు పాల్గొన్నారు.

## దాసిరెడ్డి వారి శ్రీమంత వేడుకల్లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు

**పులివెందుల– సూర్య వాస్తవం:** పులివెందుల పట్టణ అధ్యక్షుడు హాల్ గంగాధర్ రెడ్డి రెండవ కుమార్తె పూజిత శ్రీమంత వేడుకలు స్థానిక రాయల్ ఫంక్షన్ హాలులో ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమాల్లో భాగంగా పులి వెందుల వైకాపా పట్టణ అధ్యక్షుడు గంగాధర్ రెడ్డి ప్రత్యేక ఆహ్వానం మేరకు పులివెందుల ఇంచార్జ్ వైయస్ మనోహర్ రెడ్డి చైర్మన్ వరప్రసాద్ కౌన్సిలర్లు హాజరయ్యి పుట్టబోయే బిడ్డ తల్లి ఆయురారోగ్యాలతో క్షేమంగా ఉండాలని ఆశీర్వచనాలు అందించారు. అనంతరం



గంగాధర్ రెడ్డి ఏర్పాటుచేసిన విందులో పాల్గొని వైసీపీ నాయకులతో కొంత సమయం శ్రీమంతం వేడుకలలో పలువురితో ఆనందంగా గడిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీ అవినాష్ రెడ్డి పిఎ రాఘువ, కౌన్సిలర్ కోడి రమణ, పులివెందుల పట్టణ ఉపాధ్యక్షుడు పార్నపల్లి కిషోర్, బిదినంచెర్ల బ్రహ్మా నందరెడ్డి, వైసిపి నాయకులు కోళ్ల భాస్కర్, పద్మనాభ రెడ్డి, కనక, యర్రా వెంకటసుబ్బయ్య, తోటం శెట్టి హరి, చంద్రమౌళి, సీకే వెంకట నాథ్

PRINTED AND PUBLISHED OWNED BY MOGAL IRSHAD BAIG, ON BEHALF OF IRS PUBLICATIONS , 13-2-819-2 RAMBOW RESIDENCE , RTC BUS STAND ROAD, SRINIVASA NAGAR, ANANTAPURAM, ANDHRAPRADESH-515001, VIJ. ADDRESS : SHEETAL APARTMENT, TF2 DR NO : 30-2-15/IE VIJAYAWADA-10, EDITOR : M.IRSHAD BAIG, CELL : 918500425222 ( ASSOCIATE EDITOR -N.ARIF ALI )